తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690

సంపుటి:02 సంచిక :257 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 31 మంగళవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



### విద్యార్థులపై
## లాఠీఛార్జి అమానుషం
### చలికాలంలో జల ఫిరంగులు ప్రయోగిస్తారా
### బీహార్ ఘటనపై మండిపడ్డ ప్రియాంక

**న్యూఢిల్లీ,డిసెంబర్30తెలుగు వెలుగు:**

బీహార్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ తీవ్రంగా ఖండించారు. డబుల్ ఇంజిన్ పాలనలో యువతపై డబుల్ దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. ఈ చలిలో విద్యార్థులపై జలఫిరంగులు ప్రయోగించడం,

వివరాలు 2లో

### ఖగోళ పరిశోధనల్లో
## భారత్ అద్భుత విజయాలు
### 'స్పాడెక్స్'ను ప్రయోగించనున్న భారత్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 30 తెలుగు వెలుగు:**

ఖగోళ పరిశోధనల్లో అద్భుత విజయాలతో సత్తా చాటుతున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రతిష్ఠాత్మక ప్రయోగానికి సిద్ధమైంది.



వివరాలు 2లో

### ఫార్ములా కేసులో
# అత్యుత్సాహం ఎందుకో
### ఇడి నోటీసు అందిందన్న కెటిఆర్





**హైదరాబాద్,డిసెంబర్30 తెలుగు వెలుగు:**

ఈడీ ద్వారా నోటీస్ వచ్చింది..దానిలో ఏమి అనుమానం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేపు కోర్టు లో చెబుతాం.. ఏ కేసులో దూకుడుగా లేని ఈడీ? ఈ కేసులో మాత్రం అత్యుత్సాహం చూపిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. నేను ఎఫ్ఐఆర్ ను సవాల్ చేస్తున్నాను.. కోర్టు ఏమి చెబుతోంది.. కోర్టు చెబితే ఈడీ, ఏసీబీ ఇక ఏది కూడా ఉండదు కదా అన్నారు. మన్మోహన్ సింగ్ కోసం ప్రత్యేక సమావేశం పెట్టారు..పీవీ ని కూడా గౌరవించాలన్నారు. పీవీ కి కూడా న్యాయం జరిగే దాకా కొట్లాడతామన్నారు. 2025 సంవత్సరం లో కమిటీ లు ఉంటాయి, సంస్థాగత నిర్మాణం ఉంటుందన్నారు. సభ్యత నమోదు ఉంటుందన్నారు. అధ్యక్షుడు ఎన్నిక కూడా ఉంటుందని కేటీఆర్ అన్నారు. బహిరంగ సభ పై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రక్షణ కవచం లాగా ఇక్కడ బీజేపీ ఎంపీ లు, కేంద్ర మంత్రులు ఉన్నారని తెలిపారు. అందుకే అమృత్ టెండర్ లపై కేంద్రం నోరు విప్పట్లేదన్నారు. పనికి మాలిన కేస్ లు పెడుతున్నారని మండిపడ్డారు కేటీఆర్. అక్రమ కేస్ లు పెట్టి బెదిరించాలని చూస్తున్నారని అన్నారు. నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.. మంత్రి గా నిర్ణయం తీసుకున్నాను అని మొదటి రోజు చెప్పానని ..ఇప్పుడు కూడా అదే మాటకు చెప్తున్నానని తెలిపారు. ప్రొసీజర్ లో తప్పులు ఉంటే ఎన్నికల కమిషన్ ని అడగండి అన్నారు. రేపు కోర్ట్ ముందుకు వస్తుంది.. అందుకే నేను ఎక్కువగా మాట్లాడను అన్నారు. దీనిలో అవినీతి జరగలేదు అని వాళ్లకు కూడా తెలుసని కేటీఆర్ అన్నారు. మొన్న సీఎం చిట్ చాట్ లో కూడా అవినీతి ఎక్కడ జరిగింది అంటే.. చెప్పలేక పోయారని కేటీఆర్ గుర్తుచేశారు.

### దేశ ఆర్థిక వ్యవస్థకు దవ,దిశ చూపిన
# దార్శనికుడు
### మన్మోహన్‌కు నివాళి కార్యక్రమంలో హరీష్ రావు
### స్కిల్ వర్సిటీకి పివి పేరు పెట్టాలని డిమాండ్



**హైదరాబాద్,డిసెంబర్30తెలుగు వెలుగు:**

దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ చూపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయనపై పీవీ నరసింహా రావు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయలేదని చెప్పారు. లైసెన్స్ రాజ్, పర్మిషన్ రాజ్, కోటా రాజ్ విధానాలకు మన్మోహన్ స్వస్తి పలికారని తెలిపారు. అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సభ నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. యూపీఏ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగినట్లు వార్తలొచ్చాయి. కానీ ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్‌పై ఒక్క అవినీతి ఆరోపణ రాలేదని గుర్తుచేశారు. మన్మోహన్ సింగ్ జీవితం దేశ సేవలో ధన్యమైందని చెప్పారు. ఆయన సేవలను గుర్తుంచుకునేలా ప్రభుత్వాలు ఏం చేసినా బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని వెల్లడించారు. పీవీ ఖ్యాతిని చాటేలా బీఆర్ఎస్ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని,

వివరాలు 2లో

### రేవంత్ ఎందులో గొప్పో
# పవన్‌కే తెలియాలి
### పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా
### కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్

**కరీంనగర్,డిసెంబర్30తెలుగు వెలుగు:**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ప -2 మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు.



వివరాలు 2లో



## పాదాలు తాకితే పనులు జరగవు
### వినూత్న బోర్డు పెట్టిన కేంద్ర మంత్రి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 30 తెలుగు వెలుగు:**

ప్రజలకు కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ కీలక విజ్ఞప్తి చేశారు. పాదాలను తాకడంపై నిషేధం ఉందని.. అలా చేసిన వారికి పనులు అప్పగించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు మధ్యప్రదేశ్‌లోని తికమ్‌గఢ్ లోగల తన కార్యాలయం వద్ద వినూత్న బోర్డు ఏర్పాటు చేశారు.

వివరాలు 2లో

### అఖిలేష్ యాదవ్
## సంచలన వ్యాఖ్యలు
### సీఎం యోగి ఆదిత్యనాథ్ నివాసం కింద శివలింగం : అఖిలేఖ్ యాదవ్

**లక్నో, డిసెంబర్ 30 తెలుగు వెలుగు:**

ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికార నివాసం కింద శివలింగం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కూడా తవ్వకాలు జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని రోజుల కిందట సంభాల్‌లో మొఘల్ కాలం నాటి మసీదు సర్వే నేపథ్యంలో అల్లర్లు జరిగాయి. ఈ ఘర్షణలో పలువురు మరణించగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ సంఘటన తర్వాత సంభాల్‌లో పలు చోట్ల తవ్వకాలతోపాటు ఇళ్ల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, అఖిలేష్ యాదవ్ సోమవారం దీని గురించి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం తన వైఫల్యాలు కప్పిపుచ్చడానికి, ప్రజా సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికి

వివరాలు 2లో



### ప్రజలను ఆకట్టుకునేందుకు కేజ్రీవాల్
## విశ్వ ప్రయత్నాలు
### అర్చకులకు రూ. 18 వేల వేతనం ఇస్తామని ప్రకటన

**ఢిల్లీ, డిసెంబర్ 30 తెలుగు వెలుగు:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజలను ఆకట్టుకునేందుకు కీలక హామీలు ఇస్తోంది. ఈ నేపథ్యంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం కీలక ప్రకటన చేశారు. ఆలయాలు, గురుద్వారాల్లో పనిచేసే పూజారులు, గ్రంథీలకు కేజ్రీ వరాల జల్లు కురిపించారు. తాము అధికారంలోకి వస్తే.. వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందజేస్తామని ప్రకటించారు. సోమవారం కేజ్రీవాల్ విలేకరులతో మాట్లాడుతూ.. 'పురోహితులు, గ్రంథీలు మన ఆచారాలను భవిష్యత్తు తరాలకు అందజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజానికి వారు నిస్వార్థంగా సేవ చేస్తున్నారు.

వివరాలు 2లో



### పంజాబ్ వ్యాప్తంగా
## కిసాన్ మజ్దూర్ మోర్చా,
### సంయుక్త కిసాన్ మోర్చా బంద్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 30 తెలుగు వెలుగు:**




రైతు డిమాండ్ల పరిష్కారంలో కేంద్రం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రైతు సంఘాలు సోమవారం పంజాబ్ బంద్‌కు పిలుపునిచ్చాయి. అన్నదాతల డిమాండ్లను నెరవేర్చాలంటూ పంజాబ్ వ్యాప్తంగా కిసాన్ మజ్దూర్ మోర్చా, సంయుక్త కిసాన్ మోర్చా బంద్ చేపట్టింది. ఈ బంద్‌తో రాష్ట్రం మొత్తం స్తంభించిపోయింది. రైతులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి బంద్‌లో పాల్గొన్నారు. వాణిజ్య, వ్యాపార, విద్యా సంస్థలు మూతపడ్డాయి.

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## రుణాల ఎగవేతదారులపై
# చర్యలేవీ !

మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశాన్ని దాటిన పలువురు బ్యాంక్ రుణాల ఎగవేతదారులను ఇప్పటికీ పట్టుకోలేక పోయారు. విజయమ్ మాల్యా,నీరవ్ మోడీ వంటివారు విదేశాల్లో తలదాచుకుని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. రుణాలను ఎగవేసి నింపాదిగా దేశం దాటినా వారిని వెనక్కి రప్పించలేక పోయారు. అప్పులు చేసి ఎగవేసి, దేశం విడిచిన వారి బతుకులే హాయిగా ఉన్నాయి. దేశంకోసం కష్టపడి పనిచేస్తూ ఉన్న ప్రజలు మాత్రం పన్నుల ఊబిలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. పన్నులు, ధరల భారతంతో దేశం అతలాకుతలం అవుతోంది. దివంతగత ప్రధాని మన్మోహన్ పదేళ్ల కాలం నాటి పరిస్థితితులకు మోడీ పదేళ్ల పాలను తేడాను గమనిస్తే ..ధరలు, పన్నులు ఎంతగా పెరగాయో గమనించవచ్చు. ఆర్‌బిఐ అందించిన లెక్కల ప్రకారమే 2020లో 2,154 గా ఉన్న ఉద్దేశపూర్వక ఎగవేతదారులు 2024కి వచ్చేసరికి 2,664కు పెరిగిపోయారు.

బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసే కార్పొరేట్ల నుంచి వాటిని రికవరీ చేయడానికి బదులు, ఈ కంపెనీలకు ప్రతి యేటా లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తోంది. అదే సమయంలో దేశానికి అన్నం పెట్టే రైతులు సంక్షోభంలో ఉన్నారు, వారి రుణాలను మాఫీ చేయమంటే కుదరదు పొమ్మంటోంది. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లకు ప్రజల సొమ్ము దోచిపెట్టడం వల్ల బ్యాంకులకు కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గింపు, మినిమమ్ బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే రుణాలపై అధిక వడ్డీ వసూలు వంటి పద్ధతులు అవలంభిస్తున్నాయి. బ్యాంకులను ముంచేస్తున్న వారిపై మాత్రం ఎలాంటి క్రిమినల్ ప్రొసీజర్స్ ఉండడం లేదు. బ్యాంకులకు వీరు ఎగ్గొట్టిన మొత్తం ఈ కాలంలో లక్షా 52 వేల 860 కోట్ల రూపాయల నుంచి లక్షా 96 వేల కోట్ల 441 కోట్ల రూపాయలకు చేరింది. ఇదంతా సామాన్యులు బ్యాంకుల్లో చేసుకున్న డిపాజిట్ల సొమ్మే. ఇప్పటికీ బ్యాంకు మొత్తం డిపాజిట్లలో 75 శాతం దాకా సామాన్యుల నుంచి సేకరించినవేనని ఆర్‌బిఐ నివేదికలే చెబుతున్నాయి. సామాన్యులు దాచుకున్న సొమ్మును లూటీ చేస్తున్న ఆర్థిక నేరగాళ్లలో చాలా వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సన్నిహితులైన వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలే. ఈ రుణ ఎగవేతదారుల్లో చాలా మంది నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినవారున్నారు. ఇటువంటి వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం, ఆర్‌బిఐలే వారికి రక్షణగా ఉంటున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి డిపాజిటర్లు పొదుపు చేసిన సొమ్ము ఉద్దేశపూర్వక ఎగవేతదారుల పాలవుతోంది. బ్యాంకులకు రుణబకాయిలు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఎగవేసే క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లు మోడీ ఏలుబడిలో రోజురోజుకూ పెరిగిపోతున్నారు. 2023 జూన్ 3న ఆర్‌బిఐ జారీ చేసిన సర్క్యులర్‌లో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక మోసాలకు పాల్పడినవారితో రాజీ ఒప్పందాలు కుదుర్చుకోవాలని బ్యాంకులకు సూచించింది. 2016లో తీసుకొచ్చిన దివాలా కోడ్ బ్యాడ్ లోన్స్‌ను థర్డ్ పార్టీకి విక్రయించాలని బ్యాంకులను ఆదేశిస్తోంది. మాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా దాఖలు చేసిన అర్జీకి ప్రతిస్పందనగా టాప్ 100 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారుల వివరాలను ఆర్‌బిఐ వెల్లడించి చేతులు దులిపేసుకుంది. 2018లో దేశం విడిచి పారిపోయిన నీరవ్‌మోడీకి చెందిన గీతాంజలి జెమ్స్ బ్యాంకులకు రూ.8,516 కోట్లు బకాయి పడింది. ఇదే అత్యధిక మొత్తం ఎగవేతదారుగా ఉంది. ఇప్పుడే కాదు, ఇంతకుముందు కూడా అది భారీగా రుణాన్ని ఎగవేసింది. ఎన్ని సార్లు ఎగవేసినా ఏమీ కాదు అన్న వాతావరణాన్ని ప్రభుత్వమే కల్పించాక ఎగవేత దారులు పెరగకుండా ఎలా ఉంటారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాఫీ చేసిన రుణాలు అక్షరాలా 16.11 లక్షల కోట్ల రూపాయలు. అంతకుముందు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పదేళ్లలో మాఫీ

చేసినదాంతో పోల్చితే ఇది ఎనిమిది రెట్లు ఎక్కువ. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా యుపిఏ-1 ప్రభుత్వం అప్పట్లో రూ. 60 వేల కోట్ల మేర వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తే ఇది దండగమారిన చర్యగా గగ్గోలు పెట్టిన 'ప్రధాన స్రవంతి మీడియా' ఈ రుణ ఎగవేతలపై ఒక్క ముక్క కూడా ప్రస్తావించడం లేదు. అమెరికా లాంటి దేశాల్లో పారుబకాయిలు ఒక శాతం కంటే తక్కువగా ఉంటే భారత్‌లో ఇది 7.85 శాతంగా ఉన్నాయి. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో వ్యవసాయ రంగానికి 40 శాతం ఇవ్వాలి. కానీ, 12 శాతానికి మించి ఇవ్వడం లేదు. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్ల పట్ల వున్న ప్రేమ వ్యవసాయంపై మోడీ ప్రభుత్వానికి లేదనడానికి ఇదొక నిదర్శనం. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒక వైపు ప్రైవేటీకరిస్తూ, ఇంకో వైపు ఉన్న బ్యాంకులను కూడా దివాలా తీయించే చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. దీనికి వ్యతిరేకంగా బ్యాంకు సిబ్బంది పలుమార్లు సమ్మె చేసినా ప్రభుత్వం లెక్కచేయడం లేదు. ఈ స్థితిలో బ్యాంకులకు పెద్ద యెత్తున రుణాలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారి నుంచి తిరిగి రాబట్టేలా చూసేందుకు బ్యాంకు ఉద్యోగులతోబాటు ప్రజలు పెద్దయెత్తున ఉద్యమించాలి. ఆర్థిక నేరగాళ్లను బోనులో నిలబెట్టాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థపై భారం తప్పుతుంది. ఇకపోతే పన్నుల విధానం సవరించకుండా ముందుకు సాగలేం. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. రూపాయి విలువ రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిలో పివి అనుసరించిన మార్గం మేరకు మరో ఆర్థికవేత్త రావాల్సి ఉంది. అప్పుడే భారత్ ఆర్థికరంగం పురోగమించగలదు.

## విద్యార్థులపై
# లాఠీఛార్జి అమానుషం

మొదటి పేజీ తరువాయి

లాఠీఛార్జి చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తంచేశారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. వారిని అడ్డుకోవడానికి పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి.. బిహార్‌లో మూడు రోజుల వ్యవధిలో ప్రభుత్వం రెండుసార్లు విద్యార్థులను చిత్రహింసలకు గురిచేసిందని మండిపడ్డారు. పరీక్షల్లో అవినీతి, రిగ్గింగ్‌లు, పేపర్ లీక్‌లను అరికట్టడం తమ బాధ్యత అనే విషయం మరిచిపోయిందన్నారు. తమకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతుంటే సహించలేక వారిని అణచివేయడానికి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా బాధాకరమని అన్నారు. 'బీపీఎస్సీ అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా దారుణం. చాలామందికి తీవ్ర గాయాలయ్యాయి. బయటకు వచ్చిన వీడియోలను చూస్తుంటే వారెంత బాధను అనుభవించారో అర్థమవుతోంది' అని ఆవేదన వ్యక్తంచేశారు.ఇది నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణ అన్నారు. ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఈ సంఘటనను నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న యువతతో పోలీసులు క్రూరంగా ప్రవర్తించడం ప్రభుత్వ నియంతృత్వాన్ని మరోసారి ప్రజలకు తెలియజేసిందని అన్నారు. విద్యార్థిగా ఎన్నో ఉద్యమాలు చేసి.. సీఎం స్థాయికి ఎదిగిన నీతీశ్ కుమార్ ప్రభుత్వం నుంచి ఈ ప్రవర్తనను తానెప్పుడూ ఊహించలేదని అన్నారు. విద్యార్థులతో అధికారులు చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ల్లో అవకతవకల విషయంలో ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగారు. జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ విద్యార్థులకు పూర్తి మద్దతును ప్రకటించారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. అభ్యర్థులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీంతో కిశోర్‌తోపాటు పలువురు విద్యార్థులపైనా పోలీసులు కేసులు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు.

## దేశ ఆర్థిక వ్యవస్థకు దవ,దిశ చూపిన
# దార్శనికుడు

మొదటి పేజీ తరువాయి

స్కిల్ వర్సిటీకి నరసింహారావు పేరు పెట్టాలని ప్రతిపాదించారు. భారత రత్నకు మన్మోహన్ సింగ్ 100 శాతం అర్హులేనని చెప్పారు. ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ కోరుతున్నదని తెలిపారు. గతంలో పీవీకి భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ తీర్మానించిందని, దానికి అనుగుణంగా కేంద్రం దేశ అత్యున్నత పౌర పురస్కారం ఇచ్చిందని గుర్తుచేశారు. గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను బాగుచేసేందుకు పీవీ-మన్మోహన్ ద్వయం కృషి చేసిందని వెల్లడించారు. 1996లో కాంగ్రెస్ ఓటమికి ఆర్థిక సంస్కరణలూ కారణమని ఓ కమిటీ నివేదిక ఇచ్చిందని, దానిని చూసిన మన్మోహన్ సింగ్ కంటతడి పెట్టారని పేర్కొన్నారు. మన్మోహన్ భౌతికంగా లేకున్నా ఆయన చేసిన సేవలు ఎప్పటికీ ఉంటాయన్నారు. విదేశాల్లోనూ ఆయనకు ఉన్నత ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. వాటికంటే దేశమే ముఖ్యమని చాటిన గొప్ప వ్యక్తి మన్మోహన్ అని చెప్పారు. ఆయన ఎప్పుడూ పదవుల కోసం చూడలేదని, పదవులే ఆయనను వెతుక్కుంటూ వచ్చాయన్నారు. మన్మోహన్ సంతాప తీర్మానాన్ని మండలిలోనూ పెట్టి ఉంటే బాగుండేదని చెప్పారు.

## అఖిలేష్ యాదవ్
# సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

పలు ప్రాంతాల్లో తవ్వకాలు జరుపుతోందని ఆయన విమర్శించారు. అమాయకుల ఇళ్లను బుల్డోజర్లతో అక్రమంగా కూల్చివేస్తున్నారని ఆరోపించారు. 'సీఎం అధికార నివాసం కింద కూడా శివుడి రూపాన్ని సూచించే స్థూపాకార శివలింగం ఉందని మేం భావిస్తున్నాం. అక్కడ కూడా తవ్వకాలు జరుపాలి' అని అన్నారు. మరోవైపు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం శివలింగం గురించి ఇలా మాట్లాడటం సిగ్గుచేటని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా విమర్శించారు.

## పంజాబ్ వ్యాప్తంగా
# కిసాన్ మజ్దూర్ మోర్చా,

మొదటి పేజీ తరువాయి

రోడ్డు, రైలు మార్గాలను రైతులు దిగ్బంధించారు. అమృత్‌సర్‌లోని గోల్డెన్ గేట్, బటిండాలోని రాంపురా ఫుల్, మొహాలీలోని ఐఐఎస్ఈఆర్ చౌక్ వద్ద ఎయిర్‌పోర్ట్ రోడ్డు, కురాలి రోడ్ టోల్ ప్లాజా, లాల్రూ సమీపంలోని అంబాలా ఢిల్లీ హైవే, ఖరార్ మొరిండా హైవే సహా కీలక మార్గాలను రైతులు దిగ్బంధించారు.పంజాబ్ అంతటా ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు మూతపడ్డాయి. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 200కిపైగా రోడ్లను రైతులు బ్లాక్ చేశారు. దీంతో రవాణా సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు రైతుల బంద్ రైళ్ల రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఢిల్లీ పంజాబ్ మధ్య రాకపోకలు సాగించే దాదాపు 163 రైల్వే సర్వీసులకు రద్దయ్యాయి. విమానాలు, వైద్య, పెళ్లి, ఉద్యోగ ఇంటర్వ్యూ సహా అత్యవసర సేవలను బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. రైతుల బంద్ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. మొహాలి జిల్లా అంతటా దాదాపు 600 మంది పోలీసు సిబ్బంది మోహరించారు. సీనియర్ పోలీస్ అధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ బంద్ కొనసాగనున్నట్లు రైతు సంఘాలు ప్రకటించాయి.

## ప్రజలను ఆకట్టుకునేందుకు కేజ్రీవాల్
# విశ్వ ప్రయత్నాలు

మొదటి పేజీ తరువాయి

దురదృష్టవశాత్తు వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోవడం లేదు. మేం అధికారంలోకి వస్తే వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందిస్తాం' అని కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ రేపటి నుంచే ప్రారంభం అవుతుందని కేజ్రీ వెల్లడించారు. హనుమాన్ ఆలయంలో తానే స్వయంగా ఈ ప్రక్రియను ప్రారంభిస్తానని తెలిపారు. ఈ ప్రక్రియకు అడ్డుపడొద్దని ఈ సందర్భంగా బీజేపీని కేజ్రీ అభ్యర్థించారు. 'రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అడ్డంకులు సృష్టించవద్దని నేను బీజేపీని అభ్యర్థిస్తున్నాను. దీన్ని అడ్డుకోవడం పాపం చేసినట్లే అవుతుంది' అని వ్యాఖ్యానించారు.

# తెలంగాలో పదిమంది ఐపిఎస్‌ల బదిలీ

**హైదరాబాద్,డిసెంబర్30తెలుగు వెలుగు:**

తెలంగాణలో 10 మంది ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని భువనగిరి ఏఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్, కామారెడ్డి ఏఎస్పీగా బొక్కా చైతన్య, జనగామ ఏఎస్పీగా పందిరే చైతన్య రెడ్డి, భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా నగ్రాలే శుభం ప్రకాశ్, నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా, దేవరకొండ ఏఎస్పీగా పీ మౌనిక బదిలీ అయ్యారు.

## ఖగోళ పరిశోధనల్లో భారత్
# అద్భుత విజయాలు

మొదటి పేజీ తరువాయి

ఎంతో కాలం నుంచి ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'స్పాడెక్స్' ప్రయోగాన్ని చేపట్టనున్నది. సోమవారం రాత్రి శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్వీ సీ-60 రాకెట్ రెండు ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్లనుంది. అయితే స్పాడెక్స్ ప్రయోగ సమయంలో స్వల్ప మార్పులు చేశారు ఇస్రో శాస్త్రవేత్తలు. ముందుగా రాత్రి 9:58 గంటలకు పీఎస్ఎల్వీ (పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్) సీ-60 రాకెట్ ద్వారా ఎస్‌డీఎక్స్-01 (ఛేజర్), ఎస్‌డీఎక్స్-02 (టార్గెట్) ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అనూహ్యంగా ఈ సమయంలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. 9:58కి బదులుగా 10:15కు ఈ ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఈ రాకెట్ ద్వారా 400 కిలోల బరువుతో రూపొందించిన స్పాడెక్స్ అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జంట ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టబోతున్నది. భవిష్యత్తులో భారత్ చేపట్టే ఉపగ్రహ ప్రయోగాలు, చంద్రునిపై జరిపే పరిశోధనలతోపాటు రోదసిలో భారత అంతరిక్ష కేంద్రం అభివృద్ధికి ఎంతో కీలకమైన ఈ ప్రయోగం ఖగోళ పరిశోధనల్లో ఇస్రో సాధించిన గణనీయ పురోగతికి సూచికగా నిలువనున్నది. విజయంతో 2024 సంవత్సరానికి వీడ్కోలు పలకాలని భావిస్తున్న ఇస్రో ఈ చారిత్రక ఘట్టాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది. మరోవైపు ఈ నెల 5న ఇస్రో విజయవంతంగా ప్రోబా-3 మిషన్‌ని విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను నిర్ధేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విజయవంతమైన ప్రయోగం తర్వాత ఈ ఏడాది ఇస్రో చేపట్టబోయే చివరి ప్రయోగం ఇదే.

## రేవంత్ ఎందులో గొప్పో
# పవన్‌కే తెలియాలి

మొదటి పేజీ తరువాయి

సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎందుకు పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చెడిందని ఆరోపించారు. ఒక వ్యక్తి గురించి ఇంతగా అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం జరుగుతోందని బండి సంజయ్ విమర్శించారు. మీషన్ల విషయంలో మంత్రుల మధ్య సఖ్యత లేదని అన్నారు. కాంగ్రెస్‌లో ఏమైనా జరగొచ్చు.. వాళ్లలో వాళ్లు ఏమైనా చేసుకోవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. 14 శాతం కమీషన్ మీదే ప్రభుత్వం బతుకుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రుల బండారం బయట పెడతానని హెచ్చరించారు. బ్రోకర్లను పెట్టుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉందని అన్నారు. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే.. సీఎం పదవి నిలబడుతోందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే మంత్రుల కుర్చీలు కూడా ఉండవని బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

## పాదాలు తాకితే
# పనులు జరగవు

మొదటి పేజీ తరువాయి

'పాదాలను తాకడంపై నిషేధం ఉంది. అలా చేసిన వారికి ఎటువంటి పనులూ అప్పగించేది లేదు' అంటూ పోస్టర్‌ను ఏర్పాటు చేశారు. ఇది చూసిన స్థానిక ప్రజలు, రాజకీయ నేతలు షాక్ అవుతున్నారు. కార్యాలయం వద్దకు వచ్చిన వారంతా ఈ బోర్డును ఆసక్తిగా తిలకిస్తున్నారు. కేంద్ర మంత్రి చేసిన ఈ పనిని ప్రశంసిస్తున్నారు. కాగా, వీరేంద్ర కుమార్‌కు స్థానికంగా ఓటమి ఎరుగని నాయకుడిగా పేరుంది. ఆయన 1996లో తొలిసారి సాగర్ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. ఇక తికమ్‌గఢ్ రిజర్వ్‌డ్ లోక్‌సభ స్థానం నుంచి 2009లో పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత 2014, 2019లో ఆ స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఇప్పుడు 2024లోనూ అదే విజయ పరంపర కొనసాగించారు. ప్రస్తుతం ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా పనిచేస్తున్నారు.

# అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీకార్టర్ కన్నుమూత

## 39వ అధ్యక్షుడిగా సేవలందించిన జిమ్మీ

### ప్రధాని మోడీ సంతాపం



**వాషింగ్టన్,డిసెంబర్30తెలుగు వెలుగు:**

అమెరికా 39వ అధ్యక్షుడిగా సేవలందించిన జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. వితరణశీలి, నోబెల్ శాంతి పురస్కార గ్రహీత జిమ్మీకి భారత్‌తోనూ మంచి అనుబంధం ఉంది. భారత్‌కు సన్నిహితుడిగా పేరొందిన జిమ్మీ కార్టర్‌కు మనదేశంతో విడదీయరాని బంధం ఉన్నట్లు చెబుతుంటారు. ఆయన మృతికి భారత ప్రధాని నరేంద్రమోడీ సంతాపం వ్యక్తం చేశారు. 'అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ గొప్ప రాజనీతిజ్ఞుడు. ఆయన ప్రపంచ శాంతి, సామరస్యం కోసం అవిశ్రాంతంగా పనిచేశారు. భారత్- అమెరికా ఇరు దేశాల మధ్య బంధాలను పెంపొందించేందుకు ఆయన కృషి చేశారు. ఆయన కృషి ఇరు దేశాలకు శాశ్వత వారసత్వాన్నిచ్చింది. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు అమెరికా ప్రజలకు నా ప్రగాఢ సానుభూతి' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, జిమ్మీ కార్టర్ 1978లో భారత్ పర్యటించారు. అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి, ప్రధాని మొరార్జీ దేశాయులను కార్టర్ కలిశారని, ఆ సందర్భంగా భారత పార్లమెంటునుద్దేశించి కూడా ఆయన ప్రసంగించారని మోడీ గుర్తు చేశారు. భారత్‌లో పర్యటించిన అమెరికా మూడో అధ్యక్షుడు జిమ్మీ కాగా. ఎమర్జెన్సీ ఎత్తివేసిన అనంతరం జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మనదేశంలో పర్యటించిన తొలి యూఎస్ అధ్యక్షుడు ఆయనే. జనవరి 1978 మొదటి వారంలో భారత్‌లో పర్యటించిన నేపథ్యంలో పార్లమెంటులోనూ ప్రసంగించారు. దేశ రాజధానికి సమీపంలోని పలు ప్రాంతాల్లోనూ కలియతిరిగారు. సతీమణితో కలిసి హరియాణాలోని దౌలత్‌పూర్ నసీరాబాద్ గ్రామంలో పర్యటించారు. అనంతరం ఆయనకు గుర్తుగా ఆ గ్రామం పేరును 'కార్టర్‌పురి'గా మార్చడం గమనార్హం. గతంలో భారత్‌లో పర్యటించిన ఆయన.. ముంబయి సమీపంలో ఓ స్వచ్ఛంద సంస్థ చేపట్టిన ఇళ్ల నిర్మాణంలో సేవలందించారు. ఆ సందర్భంలో స్వయంగా కార్పెంటర్‌గా అవతారమెత్తారు. అంతకు ముందు అధ్యక్షుడి హోదాలో భారత్‌లో పర్యటించగా.. ఇందుకు గుర్తుగా హరియాణాలో ఓ గ్రామానికి కార్టర్‌పురి అని పేరు పెట్టడం విశేషం. మహారాష్ట్రలోని లోనావాలా సమీపంలో ఓ స్వచ్ఛంద సంస్థ పేద కుటుంబాలకు 100 ఇళ్ల నిర్మాణం చేపట్టింది. ఇందులో పాల్గొనేందుకు అక్టోబర్ 2006లో భారత్‌కు వచ్చిన కార్టర్.. సతీమణి రోసలిన్‌తో కలిసి ఓ వారం పాటు ఇక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా జిమ్మీ కార్టర్.. కార్పెంటర్‌గా సేవలందించారు. దాదాపు 2వేల మంది అంతర్జాతీయ, స్థానిక వాలంటీర్లతో కలిసి పనిచేశారు. హాలీవుడ్ నటుడు బ్రాడ్ పిట్, బాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం వంటి ప్రముఖులు ఈ వాలంటీర్ల జాబితాలో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడిగా (1977 నుంచి 1981 వరకు) పనిచేసిన జిమ్మీ కార్టర్‌కు గృహ నిర్మాణంలో నైపుణ్యాలు తెలుసు. వైట్‌హౌస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత వివిధ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ఈ క్రమంలో 1984 నుంచి ఏడాదిలో ఒక వారం పాటు స్వచ్ఛంద సంస్థ కోసం స్వయంగా పనిచేసేందుకు నిర్ణయించుకున్నారు. ఆయన తల్లి లిలియన్ కూడా ముంబయి సమీపంలో ఉన్న ఓ కుష్ఠురోగుల కాలనీలో (1960ల్లో) సేవలందించినట్లు జిమ్మీ పలు సందర్భాల్లో గుర్తుచేశారు.

## మందాడి! ఆ మందకు మోసం చేసి?

# ఈ మందలో చేరావు!!!

### కార్పొరేటర్ గా ఉంటూ అక్రమ నిర్మాణాలు చేపట్టి కోట్లాది రూపాయలు సంపాదించావు

అక్రమ నిర్మాణాలు చేపడుతూ అభివృద్ధిపై ప్రశ్నిస్తావా?

హౌసింగ్ బోర్డ్ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపట్టావు

టిడిపిలో ఉండి ఎన్టీఆర్ మనవరాలని వెన్నుపోటు పొడిచావు

లోపాయికారిగా టిఆర్ఎస్ కు ఓట్లు వేయించిన చరిత్ర కార్పొరేటర్ మందాడిది

టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కార్పొరేటర్ గా ఉన్నావ్

ఆనాడు అభివృద్ధిపై ఎందుకు ప్రశ్నించలేదు

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అభివృద్ధిపై వినతి పత్రాలు ఇస్తావా?

మందడి శ్రీనివాసరావు నీవు కార్పొరేటర్ కాకముందు ఆస్తి ఎంత అయ్యాక ఎంత?

బహిరంగ చర్చకు సిద్ధమా?

**కూకట్పల్లి ( తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) డిసెంబర్ 30**



అభివృద్ధిపై అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న

కె.పి.హెచ్.బి(114) డివిజన్ కార్పొరేటర్ టిఆర్ఎస్ సమయంలో అభివృద్ధిపై ఎందుకు ప్రశ్నించలేదని. తమ్మినేని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. తెలుగుదేశం కార్పొరేటర్ గా గెలుపొంది 2018 సార్వత్రిక ఎన్నికల్లో మహా కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన నందమూరి సుహాసిని కి మోసం చేసింది మందడి శ్రీనివాసరావు కాదా అని ప్రశ్నించారు. లోపాయికారికంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో చేతులు కలిపి ఆమెను ఓడించడంలో ప్రధాన పాత్ర పోషించారు. దాంతో నందమూరి సుహాసిని కి సమాధానం చెప్పలేక మందడి శ్రీనివాసరావును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు టిఆర్ఎస్ పార్టీలోకి తీసుకొని టికెట్ ఇచ్చి కార్పొరేటర్ గా గెలిపించుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. పిడికిటి గోపాల్ చౌదరి స్థానిక కార్పొరేటర్ గా ఉంటూ హౌసింగ్ బోర్డ్ కు చెందిన స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టి అపార్ట్మెంట్ ఫ్లాట్స్ విక్రయించారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 100% అభివృద్ధి పనులు పూర్తయ్యాయని ప్రకటనలు ఇచ్చిన మీరు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలు గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. హౌసింగ్ బోర్డు ప్రభుత్వ స్థలంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు నిర్మించిన అక్రమ నిర్మాణం గురించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రజాప్రతినిధి ఏకంగా హౌసింగ్ బోర్డ్ స్థలం కబ్జా చేసి అక్రమ నిర్మాణం నిర్మించడం అంటే కంచె చేనును మేసిన చందంగా ఉందన్నారు. దమ్ముంటే మందడి శ్రీనివాసరావు హౌసింగ్ బోర్డ్ ప్రభుత్వ స్థలం కబ్జా చేయలేదా? ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. భవిష్యత్తులో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆక్రమణలు ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు...బి బ్లాకు అధ్యక్షురాలు సంధ్య ఏఎంసీ డైరెక్టర్ కోకిలగడ్డ ఫణి కుమార్ డివిజన్ అధ్యక్షురాలు రజిత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రంగస్వామి పొన్నం సాయి తేజ మహిళ నాయకురాలు థర్డ్ ఫేస్ రేణుక మరియు ఫోర్త్ ఫేస్ రేణుక

## మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి.. అసెంబ్లీలో రేవంత్ సర్కార్ తీర్మానం

మద్దతు తెలిపిన విపక్ష బీఆర్ఎస్ పార్టీ

దేశానికి ఎనలేని సేవలు అందించారంటూ కొనియాడిన సీఎం రేవంత్ రెడ్డి

భారతరత్న అవార్డుకు పూర్తి అర్హులన్న మాజీ మంత్రి కేటీఆర్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల కన్నుమూసిన భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారత రత్న' ప్రకటించాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి విపక్ష బీఆర్ఎస్ మద్దతు తెలిపింది. మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలియజేసేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా సమావేశమైంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిలూదారని ప్రశంసించారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధిబాట పట్టించారని కొనియాడారు.దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని, వరుసగా రెండు పర్యాయాలు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, ఆర్బీఐ గవర్నర్‌గా ఎనలేని సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా పనిచేశారని చెప్పారు. దేశానికి విశిష్ట సేవలు అందించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. విపక్షనేత, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలంటూ ప్రవేశపెట్టిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తోందని ప్రకటించారు. దేశ అత్యున్నత పౌరపురస్కారానికి మన్మోహన్ సింగ్ పూర్తి అర్హులు అని పేర్కొన్నారు



## మాజీ మంత్రి హరీష్ రావును అయ్యప్ప పడిపూజకు ఆహ్వానించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిది సదాశివపేట)**

మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప మందిరంలో బుధవారం నాడు మునిసిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్ ఆధ్వర్యంలో 29వ మహా పడిపూజ అదేవిధంగా శ్రీ అయ్యప్ప స్వామి అభిషేకం అదేవిధంగా తులాభారం, మహా పడిపూజ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు ను స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శివరాజ్ పాటిల్, నాయుడు గురుస్వామి, సత్యం గౌడ్, తదితరులు పాల్గొనడం జరిగింది.



## అవగాహన సదస్సు నిర్వహించిన కూణ వేణుగోపాలకృష్ణ

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సోమవారం సంగారెడ్డి లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల లా కళాశాల లో నూతన సంవత్సరం పై మరియు రాగింగ్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియు సంగారెడ్డి జిల్లా వినియోదారుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు, సంగారెడ్డి ఆంటి ర్యాగింగ్ మెంబెర్ డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ పాల్గొని ప్రసంగించడం జరిగినది విద్యార్థులు ఒకరి పైన ఒకరు స్నేహబంధంతో, సోదర భావనతో కలిసిమెలిసి చదువుకోవాలని ఎంతో కష్టపడి స్థాయికి వచ్చిన మీరు ఏ లాంటి ప్రలోభాలకు లొంగకుండా ఉన్నత చదువు పైన క్రీడల పైన దృష్టి సారించాలని, నూతన సంవత్సర సందర్భంగా ఏ లాంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా మీ యొక్క అభివృద్ధి కొరకై కుటుంబ సభ్యుల అభివృద్ధి కొరకై దేశంలోనే టీ టీ డబ్ల్యూ అర్ డి సి నీ ఉన్నతమైన స్థాయిలో నిలపాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోలా కళాశాల ప్రిన్సిపాల్ నీర కిషన్ రావు వైస్ ప్రిన్సిపాల్ చైతన్యమేడం ఫుడ్ ఇన్స్పెక్టర్ రాజేష్ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



## హుమ్నాపూర్ గ్రామ నిరుపేద మహిళ రైతులు కాస్తులో ఉన్న భూమికి పట్టాలు వెంటనే ఇవ్వాలి

కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ కెవిపిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

హుమ్నాపూర్ గ్రామ పేదలు గత 35 ఏళ్లుగా కాస్తులో ఉన్న ప్రభుత్వ భూమికి వెంటనే పట్టాలు ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఈరోజు న్యాల్కల్ మండలం హుమ్నాపూర్ గ్రామ పేదల రైతులు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి గారికి ప్రజావాణి లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ హుమ్నాపూర్ గ్రామంలో 25 నిరుపేద మహిళా రైతు కుటుంబాలు సర్వే నంబర్31లో 21ఎకరాల భూమిలో 35 ఏళ్లుగా పండ్ల చెట్ల పెంపకం చేస్తూ ఇతర పంటలు వేసుకొని వ్యవసాయం చేస్తూ జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. అనేక ఏళ్లు గా ప్రభుత్వ భూముల్లో పండ్ల చెట్ల పెంచుతూ జీవనోపాధి పొందుతున్నారు ఇతర పంటలు వేసి వ్యవసాయం చేసుకుంటున్నారు. కానీ ప్రభుత్వం ఇప్పటివరకు రెవెన్యూ రికార్డులలో పేద రైతుల పేర్లు ఎక్కించలేదు అని అన్నారు అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు ప్రభుత్వం భూములు కాస్తులో ఉన్న పేద రైతులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతుల పక్షాన ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు శ్రీనివాస్ గ్రామ రైతులు నాగమణి నర్సవ్వ కాశవ లాలప్ప తదితరులు పాల్గొన్నారు




## ఎగుమతుల చేసే ఉత్పత్తులకు అన్ని వసతులు కల్పిస్తాం

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

హనుమకొండ జిల్లా నుంచి ఎగుమతి చేసే ఉత్పత్తులను ఎక్కువ చేయటానికి అన్ని వసతులు కల్పిస్తామని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన జిల్లా ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఎగుమతి చేసే ఉత్పత్తుల యొక్క పరిమాణాన్ని అయా ఎగుమతులు అసోసియేషన్ ద్వారా సేకరించి తెలియజేయాలని, సంబంధిత ఉప సంఘాలలో చర్చించి నివేదిక సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా జిల్లా నుంచి బియ్యం, గ్రానైట్,మిరపకాయలు,టెక్స్టైల్ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయని అన్నారు. ఎగుమతి దారుల సమస్యలను తెలియజేయాల్సిందిగా సూచించారు. ఎగుమతి చేయుటకు ఇంకనూ వీలున్న ఉత్పత్తుల వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు. ప్రతి, మిర్చి,ధాన్యము పండించే రైతులకు అవగాహన కల్పించి నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేయుటకు ప్రోత్సహించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఉపసంచాలకులు డి జి ఎఫ్ టి శైలజ హైదరాబాద్ నుంచి వర్చువల్గా ,ఎల్ డి యం శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రధర్ రెడ్డి ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## న్యూ ఇయర్ సెలబ్రేషన్ పై పోలీసుల ఆంక్షలు

**హైదరాబాద్:డిసెంబర్ 30 తెలుగు వెలుగు ప్రతినిధి**

న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. మద్యం సేవించి రోడ్లపై తిరిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.రోడ్లపైకి వచ్చి న్యూసెన్స్ చేయొద్దంటూ మందుబా బులకు వార్నింగ్ ఇచ్చారు పోలీసులు. హైదరాబాద్ లోని మూడు కమిషనరేట్ల పరిధిలో పోలీసులు ఆం క్షలు విధించారు. మరోవైపు డ్రగ్స్ వినియోగించకుండా ఫోకస్ పెట్టిన పోలీసులు..పలు పబ్బులలో బార్లలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. నార్కోటిక్, ఎక్సైజ్, మాదాపూర్ పోలీసులు పలు బార్లలో తనిఖీలు నిర్వహించారు. మూడు కమిషనరేట్ల పరిధిలో కఠినమైన నిబంధనలు ఉంటాయని తెలిపారు...మరోవైపు న్యూఇయర్ వేడుకలకు సంబంధించి మూడు కమిషనరేట్ల పరిధి లో పోలీసులు కఠినమైన నిబంధనలు అమలు చేశారు. డబ్బులు , బార్లలో ఈవెంట్లకు సంబంధించి అనుమతి ఉన్న వారిని మాత్రమే న్యూఇయర్ వేడుకలు నిర్వహించాలని పోలీసులు తేల్చి చెప్పారు.జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారుగా 34 పబ్ లు ఉన్నాయి. అందు లో 4పబ్ లకు ఈసారి నూ తన సంవత్సర వేడుకల నిర్వహణకు అనుమతి నిరాకరించారు పోలీసులు.



## కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలంలో జంగుబాయి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి:

### మంత్రి సీతక్క

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 30**

ఆసిఫాబాద్ : ఆదివాసి ఆరాధ్య దైవం రాయితాడు జంగుబాయి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం హైదరాబాదులోని ప్రజాభవన్ లో జంగుబాయి దేవస్థాన నిర్వహణ కమిటీ సభ్యులు, ఆదివాసి సంఘాల నాయకులతో కలిసి ఉత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. జనవరి రెండున కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలం కోటప్పరండోలిలో జంగు భాయి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలో కొండ కోనల మధ్య ఓ పుణ్యక్షేత్రం, గుహలో కొలువైన ఆ పుణ్యక్షేత్రానికి దేశ నలుమూలల నుండి గిరి పుత్రులు తరలి వస్తారు. అడవి తల్లి నీడలో తరతరాలుగా జీవిస్తున్న ఆదివాసులు కొండ కోనల్లో కొలువైన జంగు భాయి జాతరకు తండోప తండాలుగా తరలివస్తున్నారు, దీంతో జంగుబాయి ఆలయం జన సందోహంగా మారుతుంది. పూర్తిగా గుహ కావడంతో భక్తులు ఈ గుహలో కూర్చొని నడుస్తారు, చిమ్మ చీకటిలో దీపం వెలుతురులో కోరిన కోరికలు తీర్చే తల్లిగా దేవత దర్శనమిస్తుంది. ఈ జాతరకు వచ్చే ఆదివాసి భక్తులు నియమ నిష్ఠలతో పాదరక్షలు ధరించకుండా కాలినడకనా ప్రయాణిస్తారు, నెల రోజులపాటు కటిక నేలపై పడుకుంటారు. వివిధ రాష్ట్రాలలో ఉన్న జంగుబాయి వారసులు వేలాదిగా ఒకే వేదికపై వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. జంగుబాయి దేవస్థానం పవిత్ర పుష్యమాసం ఈ నెల 26 నుంచి జనవరి 20వ తేదీ వరకు కోట పరందోలి బీడ్‌వార్ గోండులు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్రం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల ప్రజలు పెద్దసంఖ్యలో వస్తారని పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నదని అన్నారు. భక్తులకు అవసరమై మౌళిక సదుపాయాలు ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు



# నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి.

## పంచముఖలింగేశ్వర ఆలయాన్ని సందర్శించిన విద్యార్థులు

రాయికల్. తెలుగు వెలుగు. ప్రతినిధి. డిసెంబర్ 30.

క్షేత్ర పర్యటనలో భాగంగా రాయికల్ పట్టణంలో ఉన్న ప్రాచీన పంచముఖలింగేశ్వర ఆలయాన్ని జగిత్యాల పట్టణ కేంద్రం బీట్ బజార్ లోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు సందర్శించారు.విద్యార్థులు ఆలయంలోని విభిన్న శిల్పకళను పరిశీలించి, దాని చారిత్రక ప్రాముఖ్యత గురించి సమాచారం పొందారు. ఆలయం విశేషాలను వివరించారు, ప్రధానంగా ఈ ఆలయ నిర్మాణ శైలి, ఐదు ముఖాలతో ఉన్న లింగం ప్రత్యేకత, మరియు ఆలయానికి సంబంధించిన పురాణ కథలను వివరించారు.విద్యార్థులు పర్యటన ద్వారా చారిత్రక మరియు సాంస్కృతిక మూలాలను గురించి ఆసక్తిగా నేర్చుకున్నారు.ఈ తరహా పర్యటనలు విద్యార్థుల్లో చారిత్రక అవగాహనను పెంపొందించడంలో తోడ్పడతాయని పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అత్యధిక హక్కులతో మోటర్ ధోబిఘాట్ను నిర్మించి రజకులకు అందించండి...

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీనగర్ డివిజన్ లోని కె పి హెచ్ బి కాలనీ రోడ్ నెంబర్ వన్ లో ఉన్న దోబిఘాట్ ని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దోబిఘాట్ ను అత్యాధునిక హంగులతో మోడ్రన్ దోబిఘాట్ గా తీర్చిదిద్దేందుకు తలపెట్టిన పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. నాయి బ్రాహ్మణ సంఘ భవనం అభివృద్ధి నిర్మాణ పనులను మరియు నాల (రిటైనింగ్ వాల్) ప్రహరీ గోడ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డిఈ శంకర్, ఏఈ శ్రీనివాస్, రజక సంఘం సభ్యులు, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్యము ప్రజలకు అందుబాటులో ఉండాలి

పోరాటాలోనే కాదు సేవా కార్యక్రమాల్లో సిపిఎం ముందుంటుంది

సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో ఉచిత మెడికల్ క్యాంపు

మెడికల్ క్యాంపు ప్రారంభించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, చుక్క రాములు

తెలుగు వెలుగు ప్రతినిధి

సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో స్థానిక రామచంద్ర రెడ్డి నగర్ లో సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చుక్క రాములు హాజరై ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ దేశంలోనే సిపిఎం పార్టీ ప్రజల సంక్షేమం కోసం ప్రజల ఆరోగ్యం కోసం ఆలోచించే పార్టీ ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వైద్యం పూర్తిగా కార్పొరేట్ మహిమ అయిందని అన్నారు పేద ప్రజలకు వైద్య అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రభుత్వాలు ఆలోచన చేసి ప్రజల ఆరోగ్యాల కోసం కూడా ఆలోచన చేసే విధంగా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు పార్టీ జిల్లా కార్యదర్శివలస సభ్యులు ఏ మాణిక్యం సిపిఎం పార్టీ సంగారెడ్డి కార్యదర్శి ఎం యాదగిరి సిపిఎం నాయకులు రాజు నర్సింలు కృష్ణమూర్తి పద్మమ్మ మనీ సురేఖ రజిత అలాగే హెూప్ %చీవబతీశీ% డాక్టర్ రాజేష్,సిస్టర్ నర్సులు కిషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




### వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు.

-చేవెళ్ల ఏసిపి కిషన్

రంగారెడ్డి జిల్లా సైబరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మొయినాబాద్ పోలీస్ బందోబస్త్ తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.లి

నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలి, పోలీసు వారి సూచనలు పాటించాలని ఏసిపి కిషన్ ప్రజలకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**పోలీసుల సూచనలు నిబంధనలు....**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే వారు తగు జాగ్రత్తలు పాటించాలి...పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు. టపాసులు, డీజే లు నిషేధం. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు. రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవద్దు. ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు.ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం నేరం.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం. మైనర్లు వాహనాలు వ్వవద్దు. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు



అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి.న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నబర్స్ లు ఇవ్వవద్దు.అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని ఎస్పి గారు హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి అని ఏసిపి కోరారు.

## ములుగు జిల్లాలో బైక్ ను ఢీ కొట్టిన కారు: ఒకరు మృతి

ములుగు జిల్లా: డిసెంబర్ 30 తెలుగు వెలుగు ప్రతినిధి



ములుగు జిల్లా వేంకటా పూర్ మండలం జవహర్ నగర్ సమీపంలోని గట్టమ్మ టెంపుల్ సమీపంలో ఈరోజు మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.హరిత కాకతీయ హెూటల్ వద్ద మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో నందికొండూరు సతీష్ బాబు (33) అక్కడి కక్కడే మృతి చెందాడు.గోవిందరావుపేట నుంచి ములుగుకు వస్తున్న కారు ములుగు నుంచి పస్రాకు వెళ్తున్న బైక్ ను అతివేగం తో ఢీ కొట్టిందని స్థానికులు చెబుతున్నారు.దీంతో యువకుడు అక్కడి కక్కడే మృతి చెందాడు. కారు డ్రైవరు పరారీలో ఉన్నట్లు తెలిసింది, అయితే కారు డ్రైవర్ పిట్టల వెంకటేష్ గా గుర్తించారు. ఈ ప్రమాద ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్యాకర్త కుటుంబానికి పరామర్శించిన

### మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

తెలంగాణ తెలుగు వేలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 30

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని మూర్కుంజాల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కోటగిరి పండ్లిక్ మహారాజ్ మరణించినందున విషయం తెలుసుకొని ఇంటికి వచ్చి కోటగిరి పండరి గారిని పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు సిర్గాపూర్ మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోటా ఆంజనేయులు,మాణిక్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు,బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు సాయ గౌడ్ కంగ్టీ మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు జ్ఞానేశ్వర్ కురుమ నారాయణరెడ్డి సాయిరెడ్డి బాల్ రెడ్డి విజయరావు పండ్లిక్ గొండ సాయి గొండ దత్తు సాగర్ మారుతి గంగారం కృష్ణ తదితరులు ఉన్నారు.





## రాజు కాలనీలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం...

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ రాజు కాలనీలో సోమవారం శ్రీనివాస్ గౌడ్ మల్లికార్జున గౌడ్ ల ఆధ్వర్యంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ మహెూత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పుష్పరెడ్డి ,లక్ష్మయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి వసతి గృహం ఒక విశ్వ విద్యాలయం మరిన

### సురులకన్న కరుణాత్ముడు మందిరం ఎరుగని దేవుడు

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 29 తెలుగు వెలుగు న్యూస్

రాజబహుదూర్ వెంకట్ రామిరెడ్డి హాస్టల్ పూర్వ విద్యార్థులు సమ్మేళం హైదరాబాద్ రెడ్డి హాస్టల్ (అబిడ్స్)నందు జరిగింది. ఇట్టి సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి ముందు చూపుతో ఆనాడే మహిళా విద్యార్థుల కోసం వసతి గృహం(ఉమెన్స్ హాస్టల్) ఏర్పాటు చేసి అన్ని రంగాలలో మహిళలు రాణించాలని వారి అభివృద్ధి కోసం కృషి చేశారని,106 సంవత్సరాల క్రితం ఈ దేశాభివృద్ధినీ కొత్తపుంతలు తొక్కించాలని ముందు చూపుతో ఆలోచన చేసి మెరికల లాంటి విద్యార్థులను తయారు చేసి దేశానికి అందించిన చరిత్ర రెడ్డి హాస్టల్ కు వుందని దానికి ఆద్యుడు వెంకట్ రామిరెడ్డి అని కొనియాడారు.నేడు వస్తున్న నూతన సాంకేతిక సంస్థలతో పోటీపడి ఆధునిక పరి జ్ఞానంతో వ్యవసాయ విధానాన్ని అందించి రాబోవు తరాల కోసం ఈ సంస్థ తోడ్పడాలని కాంక్షించారు.రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి ఒక సామాజిక వర్గాన్ని ప్రోత్సించకుండా ప్రతిభ ఉన్న ఇతర సాజిక విద్యార్థులను ప్రోత్సహించి వారి అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు.



# మంగళవారం రాత్రి ఫ్లైఓవర్లు బంద్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ లో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో నగరంలోని అన్ని ఫ్లై ఓవర్లను బంద్ చేయాలని పోలీసులు నిర్ణయించారు.

డిసెంబర్ 31న రాత్రి 10 గంటల తర్వాత బైకులు, వాణిజ్య వాహనాలకు ఫ్లై ఓవర్లకు అనుమతి ఉండదని పోలీసులు తెలిపారు. గత ఏడాది అనుభవాల దృష్ట్యా అతివేగంతో దూసుకెళ్లే ప్రమాదం పొంచి ఉందని ఈ నిర్ణయం తీసుకున్నారు.

**పోలీసుల ప్రత్యేక దృష్టి**

న్యూ ఇయర్ వేడుకలపై తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేకంగా నిఘా వేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ రహిత తెలంగాణ, డ్రగ్స్ రహిత హైదరాబాద్ లక్ష్యాలను నిర్దేశించిన నేపథ్యంలో పోలీస్ శాఖలోని అన్ని విభాగాలు న్యూ ఇయర్ వేడుకలపై ఫోకస్ చేశాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు నగర శివారుల్లో జరిగే పార్టీలపై ప్రత్యేకంగా నిఘా పెట్టనున్నట్టు తెలుస్తోంది.

అలాగే పలు జిల్లాల్లోని ముఖ్య నగరాల్లో, ఫామ్ హౌస్‌లు, బార్లు, రెస్టారెంట్లు, పబ్‌లు, హెూటళ్లపై పోలీస్ శాఖ ఓ కన్నేసి ఉంచింది. న్యూ ఇయర్ వేడుకలపై సివిల్ పోలీస్‌తో పాటు నార్కోటిక్, ఎక్సైజ్, ఎస్ఓటి పోలీస్ విభాగాలు కూడా అలర్ట్ అయ్యాయి. వేడుకల్లో భాగంగా ఆకస్మిక తనిఖీలకు ప్లాన్ చేసుకున్నట్టు సమాచారం. ఇందులో భాగంగానే ఇప్పటికే హైదరాబాద్, మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్ అండ్ రెస్టారెంట్స్, పబ్స్, హెూటళ్లలో ఆకస్మిక తనిఖీలు




ప్రారంభించారు. బార్లు, పబ్‌ల లైసెన్స్ తనిఖీ చేశారు.

**మైనర్లను అనుమతిస్తే కేసులే**

కొత్త ఏడాది వేడుకల్లో మైనర్లను బార్లు, పబ్‌లకు అనుమతిస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. డీజేలతో హంగామా చేయవద్దని, నిషేధానికి సహకరించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా సౌండ్ పొల్యూషన్‌కు కారణంగా కాకుండా చూసుకోవాలని పబ్ యజమానులకు ఆదేశాలిచ్చారు.

## కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 206వ భీమా కోరేగావ్ శౌర్య దివస్ ని ఘనంగా జరుపుకోవాలి.

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 30**



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని 15 మండలాలోనీ అన్ని గ్రామాలలో బౌద్ధులు, అంబేద్కర్ వాదులు దళితులు 206వ భీమా కోరేగావ్ శౌర్య దివస్ ని 2025 జనవరి 01 రోజు ఘనంగా జరుపుకోవాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు, అశోక్ మాహుల్కర్, సమాజ్ క్రాంతి అగాడి అధ్యక్షులు దుర్గం తిరుపతిలు కోరారు. 1818 జనవరి 01న మహారాష్ట్ర లోని భీమా కోరేగావ్ యుద్ధం పూణేకి ఈశాన్యంగా 16 కి.మీ దూరంలో ఉన్న కోరెగావ్ గ్రామం సమీపంలో ఈ యుద్ధం జరిగింది. దాదాపు 500 మందితో కూడిన మహార్ సైన్యం పిశ్వల రాజుల 28000 సైన్యాన్ని విరోజితంగా పోరాడి అంత చేసిందని పిశ్వాల దురహంకారానికి, దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఈ యుద్ధం జరిగిందని నమ్ముతారు, అప్పటి పిశ్వ రాజ్యంలో జీవిస్తున్నా దళితులు పీష్వాకు తమ సేవలను అందించినప్పుడు, వారు అంటరానివారు అనే లేబుల్‌తో తిరస్కరించబడినందున ఇది మహర్ యొక్క ఆత్మగౌరవం కోసం జరిగిన యుద్ధం అని భావిస్తున్నారు. ప్రాచీన భారతదేశంలోని పీష్వాలు వర్ణ వ్యవస్థను అమలు చేశారు. దీనిని వ్యతిరేకించడానికి ఈ యుద్ధం జరిగిందని,దళితులు మరియు ఇతర అణగారిన వర్గాలకు ఇప్పుడు ఇది ముఖ్యమైన పుణ్యక్షేత్రంగా మారిందని, కోరేగావ్‌లో యుద్ధం జ్ఞాపకార్థం ఒక స్మారకాన్ని నిర్మించడం ద్వారా దళితుల చరిత్ర బయటపడిందని, ప్రతి సంవత్సరం జనవరి 1న, యుద్ధంలో పోరాడిన సైనికులకు నివాళులు అర్పించేందుకు వేలాది మంది ప్రజలు స్మారక చిహ్నాన్ని సందర్శిస్తారు. ఈ మహత్తరమైన శౌర్య దినాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని వారు అందులో పేర్కొన్నారు.

### ఘనంగా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం

## 33వ వార్షికోత్సవ వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిది కూకట్పల్లి**

కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం 33'వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో భాగంగా నేడు ఆదివారం ఉదయం 6.30 నిమిషాలకు వేద స్వస్తి గవ్యాంత పూజలతో ప్రారంభమై మహాన్యాస పారాయణము, సహస్రలింగార్చన సహిత అయ్యప్ప స్వామి వారికి శత రుద్రాభిషేకం చేసి, వాస్తుపూజ హెూమం, వాస్తుబలి, సంపూర్ణ నవగ్రహ సహిత నక్షత్ర హవనములు నీరాజనలు , మంత్రపుష్పములతో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సాయంత్రం 4.00 గంటల నుండి వేద స్వస్తి సాయమౌ, సప్తశతి హవన సహిత రుద్ర మహా మృత్యుంజయ హవనములు, యాగశాలార్చన నీరాజనం మంత్రపుష్పములతో రాజోపచారములతో పండితుల వేద మంత్రాలతో వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో గత రెండు రోజులుగా పూజ కార్యక్రమలు ఘనంగా నిర్వహించారు.



## అంబేద్కర్ పై అవమానంగా మాట్లాడిన అమిత్ షా రాజీనామా చేయాలి

### తిమ్మిడి హనుమంతరావు డిమాండ్

**కూసుమంచి తెలుగు వెలుగు డిసెంబర్ 30**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్లో బిజెపి నేత హెూం మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఖమ్మం జిల్లా తిరుమల పాలెం మండలం, దమ్మాయిగూడెం గ్రామంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ కేంద్ర మంత్రివర్గం నుండి భర్త రఫ్ చేయాలని సెంటర్లో హెూం మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకే ఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని పదేపదే అవహేళన చేస్తూ మాట్లాడిన అమిత్ షా అని కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయించాలని పై విధంగా అన్నారు.జైశ్రీరామ్ అంటే అందరూ స్వర్గానికి పోతారని మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని వారన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద తిరుమలయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ మండల అధ్యక్షుడు ఉన్నం నరేష్, పిడిఎస్యు పాలేరు డివిజన్ నాయకుడు తిమ్మిడి రఘుబాబు, పమ్మీ జగదీష్, వీరా దాసులాలయ, పాముల వెంకన్న, నేలమర్రి అర్జున్, తదితరులు,




## నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసిన

### నారాయణఖేడ్ భీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తుకారాం

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 30**

నారాయణఖేడ్ నియోజవర్గం మనూరు మండల పరిధిలోని కమలాపూర్ తాండ పాఠశాలలో నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేసిన భీమ్ ఆర్మీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం ఎంఈఓ రాజశేఖర్ శేట్కార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా తుకారాం మాట్లాడుతూ ఈ సమాజంలో కులమతా వర్గ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమానత్వంతో ఎదగాలని బుద్ధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గమే ఈ దేశానికి శరణమని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సర్వేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు సునీల్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు




## మెగా జాబ్ మేళాలో సుమారు 29 కంపెనీలు

**(సంగారెడ్డి జిల్లాతెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల సదాశివపేట లో ఈరోజు జరిగిన మెగా జాబ్ మేళాలో సుమారు 29 కంపెనీలు పాల్గొన్నవి ఇందులో 300 మంది ఉద్యోగుల కొరకు హాజరైనారు, ఇందులో వివిధ కంపెనీల గాను 96 నిరుద్యోగులను ఆయా కంపెనీలు ఎన్నిక చేసుకున్నవి ఈ మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ అయినందుకు, ప్రిన్సిపాల్ డాక్టర్ బంగ్లా భారతి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇటువంటి ఉద్యోగ మేళాలు స్థానిక యువతి యువకులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఇటువంటి అవకాశాన్ని వారు ఉపయోగించుకొని ఉద్యోగాన్ని పొందాలని ఈ స్పూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ మేళాలు కళాశాలలో జరుపుతామని చెప్పినారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దులు,డాక్టర్ పి. మురళీకృష్ణ, సర్వయ్య శకుంతల మేడం, విద్యార్థి విద్యార్థులు టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.




## జోనల్ స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన

### వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వెనుకాల జోనల్ స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ అనంతరం మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పి ఈ టి ల అసోసియేషన్ అధ్యక్షులు హసనోద్దీన్ జోనల్ స్థాయి కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి. షాబీర్ అలీ,కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం, పట్టణ నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్, అన్వర్, చీటూరి రాజు, శ్రీనివాస్,దుబ్బాక శివ, నాయిని రాజు రెడ్డి, అంజాద్,. లు జి. కుమారస్వామి, ముఖర్జీ, శ్రీనివాసులు, నరేష్, సందీప్ కుమార్, లక్ష్మి, నీరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ప్రధాన కార్యాలయం ముందు ధర్నా

### ప్రైవేట్ స్వచ్ఛభారత్ ఆటో డ్రైవర్లు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

బల్దియా కు రానున్న 250 స్వచ్ఛ కొత్త ఆటోలు, కొత్త 30 ట్రాక్టర్లు నగరంలో ఎన్నో సమస్యలు ఉన్న ఫిర్యాదులు చేసిన పట్టించుకోని బల్దియా అధికారులు ,పాలకవర్గంప్రజల సొమ్ము చెత్త కుప్పల పాలు చేస్తున్న బల్దియా పాలకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో వరంగల్ మహానగరంకమిషన్ ల కోసం పెద్దపీట వేయనున్న నగర మేయర్ ,పాలకవర్గం ఇప్పటివరకు నడుస్తున్న 163 స్వచ్ఛ్ ఆటో లు జనవరిలో ముగియనున్న లీజ్ బల్దియా లో 31 జరగనున్న సర్వసభ సమావేశంలో ప్రవేశపెట్టనున్న బిల్లు కమిషన్ ల కోసం కొత్త ఆలోచనలు నగర మేయర్ ఇప్పటికే మూలకుపడ్డ స్వీపింగ్ మిషిన్ లు చెత్త సేకరణ లారీలు.రోడ్డు మీద పడనున్న స్వచ్ఛ ఆటో కార్మికులు..




## శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనంలో పాల్గొన్నా

### శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 30**

నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనుపమ దంపతులు సోమవారం రోజున అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం మల్లికార్జున స్వామి నీ ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా దర్శించు కోవడం జరిగింది.ఆలయ అర్చకులు ముందుగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి కుటుంబ సభ్యులకు స్వాగతం పలికి శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనం హారతి చేసి తీర్థప్రసాదలు అందజేశారు. తదనంతరం ఎమ్మెల్యే అనుపమ సంజీవరెడ్డి దంపతులు శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకొని నియోజవర్గాన్ని చల్లగా చూడాలని ఆ శ్రీశైలం మల్లికార్జున స్వామిని వేడుకున్న పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి శాసన సభ్యులు వారితో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





# నల్గొండ బహిరంగ సభకి ఖేడ్ నుండి బయలుదేరిన సిపిఐ నాయకులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 30**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం నారాయణఖేడ్ నుండి సిపిఐ పార్టీ నాయకులు భారీ ఎత్తున నల్గొండ బహిరంగ సభకి బయలుదేరారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదల పార్టీ అని వంద సంవత్సరాల నుండి బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పైన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ అధికారం కోసం కాకుండా ప్రజల కోసం పాటుపడిన పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. ఈ రోజుల్లో అధికారం లేకపోతే భూస్థాపితం అయ్యే పార్టీలు ఎన్ని ఉన్నా ఈరోజు అధికారం లేకున్నా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అండగా ఉండే ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తు రెడ్డి కౌన్సిల్ సభ్యులు చిరంజీవి,పుప్పాల అశోక్, సిహెచ్ అశోక్, రాము,సంజీవ్, ప్రశాంత్ తదితరులు బహిరంగ సభకి బయలుదేరారు.



# ఘనంగా టిఆర్ఎస్ యువనేత జాన్ జన్మదిన వేడుకలు...

## ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం లోని కెపిహెచ్బి కాలనీ డివిజన్ కు చెందిన బి.ఆర్.ఎస్ యువనేత జాన్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జాన్ ను శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, కార్పొరేటర్ సతీష్ గౌడ్, రాములు, పాతూరి గోపి, ఐలయ్య గౌడ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులను చిన్నప్పటి నుంచే ప్రతిభావంతులుగా తీర్చి దిద్దాలి

## ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్.

**రాయికల్. తెలుగు వెలుగు ప్రతినిధి. డిసెంబర్ 30:**

చిన్న పిల్లలు పాఠశాలకు వెళ్లి వచ్చిన అనంతరం సెల్ ఫోన్ కు అలవాటు కాకుండా, చిన్నపిల్లలకు చిన్నప్పటి నుండి పలు అంశాల పై అవగాహన కల్పించాలని రాయికల్ పట్టణ కేంద్రం లోని ప్రగతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ తెలిపారు. సోమవారం పాఠశాలలో చిన్నారులకు రైమ్స్ కాంటాటా కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు నృత్యం చేస్తూ వీక్షకులను అలరించారు. చిన్నారులకు పలు విషయాలపై అవగాహన ఉండేందుకు రైమ్స్ కాంటాటా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పార్టీ ఆవిర్భావ వేడుకలు కాదులే సిపిఐ నాయకులు

## పార్టీ ఆవిర్భావ వేడుకలకు హాజరైన సీపీఐ నాయకులు

**తెలుగు వెలుగు కూసుమంచి డిసెంబర్ 30**

భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల సందర్భంగా.. సోమవారం నల్గొండ పట్టణంలో రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, అనంతరం జరిగిన భారీ బహిరంగ సభకు సీపీఐ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. నాయకులు మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాల కాలంలో అలుపెరుగని పోరాటాలు చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ కృషి చేసిందని అన్నారు. 7 కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నరసింహ, జిల్లా సమితి సభ్యులు మల్లేష్, మండల సహాయ కార్యదర్శి లింగయ్య, నాయకులు ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పథకలపై గందరగోళం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## రుణమాఫీ రైతు భరోసా భూమిలేని కూలీలకు

### సహాయం శూన్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి ఆరోపణ

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 30**

**తెలుగు వెలుగు న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరకాలం గడిచినా కూడా ఏ ఒక్క పథకం కూడా అమలు చేయలేదని టిఆర్ఎస్ పార్టీ వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి ఆరోపించారు, ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మాయ మాటలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను నమ్మించి సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను ముక్కు పిండి ముక్కు నేలకు రాపిస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ముఖ్యంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్కడ చూసినా సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందించడం వల్లనే వ్యవసాయం పండుగ అయిందని ఎక్కడ చూసినా వరి పంట రైతుల పండించి ప్రభుత్వానికి ఇచ్చిన కూడా సకాలంలో సన్న బియ్యం పంపిణీ చేయలేక పోతుందని అంతేకాక ఎన్నికలు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఇప్పటికి చేయలేదని కేవలం కొంత మందికి మాత్రమే పూర్తిచేసి సంపూర్ణంగా రుణమాఫీ చేసినట్లు చెప్పడం రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు, 2 లక్షల పైన అప్పు కలిగిన రైతులకు ఎప్పుడు రుణమాఫీ చేస్తారని ఆయన ప్రశ్నించారు, వీటితో పాటు రైతు భరోసా పథకం కూడా సంక్రాంతి పండుగకు అప్పుడు ఇప్పుడు అంటూ కాలం గడపడం తప్ప సంక్రాంతి పండుగకు కూడా రైతు భరోసా నిధులు ఈ ప్రభుత్వం ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదని శాటిలైట్ ఉపగ్రహాల ద్వారా రైతుల చరిత్రను కష్టానికి ఈ ప్రభుత్వం చూడడం బాధాకరమని ఆయన అన్నారు, ఉపగ్రహాల ద్వారా వ్యవసాయం చేసిన రైతులను గుర్తిస్తామని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని అన్నారు, అంతేకాక భూమిలేని నిరుపేద కూలీలకు డిసెంబర్ 28న 6000 రూపాయలు జమ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు జమ చేయలేదని నిరుపేద భూమిలేని కూలీలను ఈ ప్రభుత్వం ఇప్పటికే గుర్తించలేదని అలాంటి ప్రభుత్వం మళ్లీ మోసం చేయడానికి కుట్ర చేస్తుందని అన్నారు, దీనితోపాటు ఉచిత ఆరు గ్యారెంటీ పథకాలను కూడా అమలు చేయలేదని, ఎక్కడ చూసినా గ్రామాలలో పట్టణాలలో అభివృద్ధి కుంటుపడిపోతుందని నిధులు మంజూరు చేయక గ్రామాలలో గ్రామపంచాయతీ కార్మికులు రోడ్లపై కి వచ్చే ఆందోళన చేస్తున్నారని ఆయన ఆరోపించారు, ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఏ పథకం కూడా అమలు చేయకుండా సమీక్షలు సమావేశాల పేరుతో కాల యాపన చేయడం తప్ప చెప్పిన మాట ప్రకారం ఏ ఒక్క రోజు కూడా ఏ పథకం కూడా



ఇప్పటికి అమలు కాలేదని అన్నారు, డిసెంబర్ 9 సోనియాగాంధీ జన్మదినం నాటికి అన్ని పథకాలు అమలు చేస్తామని చెప్పి ఒకటి కూడా అమలు చేయలేదని ప్రజలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు

# చట్ట విరుద్ధంగా చిన్న పిల్లలతో ఎన్నికల ప్రచారం చేయించిన

## ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్..!

### చైల్డ్ వెల్ఫేర్ కమీషన్ కు పిర్యాదు...

### బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 30**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో ఉన్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత పైన అయిన విద్యాసంస్థలో చదువుకునే చిన్న పిల్లలతో చట్ట విరుద్ధంగా తనకు సంబంధించిన ప్రైవేటు కార్యక్రమంలో ఎన్నికలలో ఓట్లు వెయ్యాలని ప్రచారం చేస్తూ వాటి సంబంధించిన పోస్టర్లను పిల్లలతో ప్రదర్శన చేయించడం పూర్తిగా బాలల హక్కులకు విరుద్ధం అని చైల్డ్ వెల్ఫేర్ కమీషన్ కు పిర్యాదు చేశారు. కమీషన్ సభ్యులు కూడ దీని పైన పూర్తి స్థాయి రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.. ఈనెల ఒకటవ తారీకు నాడు స్థానిక ఎస్ ఆర్ అర్ కళాశాల మైదానంలో జరిగిన కార్యక్రమంలో చిన్న పిల్లలతో డ్యాన్స్ చేయించాడమే కాక వ్యక్తిగత ఎన్నికల ప్రచారం చేయించాడం చట్ట విరుద్ధం. పిల్లల దగ్గర లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ చిన్న పిల్లలను తన స్వార్థం కోసం ఎన్నికల ప్రచారానికి వాడుకోవడం చట్ట విరుద్ధం కనుక అయనకు ప్రజా క్షేత్రంలో బుద్ధి చెప్పేవరకు వదిలిపెట్టేది లేదని బిసి కుల ఐక్యవేదిక రాష్ట్ర గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు గొట్టం మహేష్, పోన్నం అనీల్ గౌడ్, గొగ్గుల శ్రీనివాస్, మడిపల్లి వినిత్ తదితరులు ఉన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పర్యవేక్షణ చేసిన

## కంగ్టి మండల ఎంపీడీవో సత్తయ్య

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 30**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం పరిధిలోని నాగూర్ కె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సోమవారం రోజున కంగ్టి మండలం ఎంపీడీవో సత్తయ్య పర్యవేక్షణ చేయడం జరిగింది. ఎంపీడీవో సత్తయ్య మాట్లాడుతూ నాగూర్ కె గ్రామంలో మొత్తము 306 ఇండ్లు సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటికే 286 ఇండ్లు సర్వే చేయడం జరిగిందని మిగిలినవి రెండు రోజుల్లో ఈ సర్వే పూర్తి చేయడం జరుగుతుందని కంగ్టి మండలం ఎంపీడీవో సత్తయ్య అన్నారు






# సోషల్ మీడియాను మంచికి వాడుదాం అంటూ పలు నగరాల్లో భారీ హెూర్డింగ్‌లు, ఫ్లెక్సీలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

చెడు వినొద్దు, చెడు కనొద్దు, చెడు మాట్లాడవద్దు అనే గాంధీజీ సూక్తి కాన్సెప్ట్‌తో సోషల్ మీడియా పై క్యాంపెయిన్ త్రీ మంకీస్ బొమ్మకు ఫోర్త్ మంకీ చేర్చి చెడు పోస్టులు వద్దంటూ ఆసక్తికరంగా హెూర్డింగులు పోస్ట్ నో ఈవిల్ పేరుతో ఫోర్త్ మంకీ బొమ్మతో భారీ హెూర్డింగ్‌ల ఏర్పాటు మేక్ సోషల్ మీడియా ఎ పాజిటివ్ ఎక్స్ పీరియన్స్ పేరుతో ప్రధాన కూడళ్లలో హెూర్డింగ్స్ సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం చేయవద్దని, విద్వేష, విషపూరిత రాతలు వద్దంటూ ప్రచారం సోషల్ మీడియాను మంచికి, పాజిటివ్ అంశాలకు వేదికగా మార్చుదాం అనే స్లోగన్‌తో విజయవాడ- గుంటూరు దారిలో తాడేపల్లి హైవే వద్ద భారీ హెూర్డింగ్‌ల ఏర్పాటు రాజధాని అమరావతితో పాటు తిరుపతి, విశాఖపట్నం వంటి నగరాల్లో ఫ్లెక్లీలు, హెూర్డింగ్‌లు ఏర్పాటు అందరికీ అర్థమయ్యేలా ఆంగ్లం, తెలుగు భాషల్లో వీటి ఏర్పాటు సోషల్ మీడియాలో విష ప్రచారాన్ని, వ్యక్తిత్వ హననాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం బూతులు, మార్ఫింగ్‌లతో పోస్టుల పెట్టిన వారిపై ఇప్పటికే కఠిన చర్యలకు దిగిన ప్రభుత్వం




# నదిలో పడిపోయిన పెళ్లికి వెళ్తున్న వాహనం:

## 71 మంది మృతి?

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఇథియోపియాలో ఆదివారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. పెళ్లి బృందంతో వెళ్తన్న ట్రక్కు ఒకటి నదిలో పడిపోవడం తో సుమారు 71 మంది మృతి చెందినట్టు తెలిసింది.. దక్షిణ సిడామా ప్రాంత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, బోనా జిల్లాలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. వివాహ వేడుకకు వెళ్తున్నసమయంలో.. ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది, చనిపోయిన వారిలో 68 మంది పురుషులు ముగ్గురు మహిళలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మృతుల్లో ఎక్కువ మంది యువకులే ఉన్నట్లు తెలుస్తుంది, గాయపడిన వారిని బోనా జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ప్రాంతీయ కమ్యూనికేషన్స్ బ్యూరో సోమవారం ఉదయం ఒక ప్రకటనలో తెలియజేసింది. ప్రభుత్వ యాజమాన్యం లోని ఇథియోపియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ప్రకారం, ప్రయాణికులం దరూ ఒక వివాహ వేడుక లకు వెళ్లి తిరుగు ప్రయాణం లో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు, స్థానికులు తెలిపారు. ఈరోజు ఉదయం నుండి అధికారులు నదిలో పడిపోయిన ప్రయాణికుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



# ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి ప్రైవేటు దోపిడిని అరికట్టాలి స్టాపర్

**ఖమ్మం తెలుగు వెలుగు**

ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని, ప్రైవేటు, కార్పోరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరుతూ జిల్లా మెడికల్ ఆరోగ్య అధికారికి ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా కమిటీలు సంయుక్తంగా సోమవారం ప్రతినిధి బృందం మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు జె ప్రేంసింగ్ మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో, ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సమస్యలకు నిలయంగా మారిందన్నారు . నూతా శిశు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు ప్రధాన ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న గైనకాలజీ, న్యూరో సర్జన్, ఎమ్మారై స్కాన్, కార్డియాలజీ సిబ్బంది, ఆప్తమాలజీ కళ్ళు ఆపరేషన్ చేసిన తర్వాత పర్మినెంట్ కళ్లజోడును ఇవ్వాలన్నారు.రోగులకు సరిపడా మందులు అందుబాటులో ఉంచాలన్నారు .ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద ప్రజల దగ్గర పార్కింగ్ రుసుం వసూలు ఆపి, వికలాంగులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలన్నారు.రఘునాథపాలెం మండల కేంద్రంలో మంచుకొండలో ఉన్న పిహెచ్.సి.కి చుట్టూ ప్రహరీగోడను వర్కర్లకు మీటింగ్ హాల్ ఓపెనింగ్ చేయాలన్నారు.కోయచలక, పెద్దఈర్లపుడిలో ఆయుర్వేద వైద్యశాల ఉందన్నారు . కానీ, వైద్యుడులేరని ఆమె ఆరోపించారు.పాపటపల్లి ఆరోగ్య కేంద్రంలో సొంత బిల్డింగ్ మంజూరు చేయాలన్నారు . డాక్టర్స్ ను నియమించాలన్నారు.చింతకాని పిహెచ్ సిలో స్టాఫ్ నర్స్ అంబులెన్స్ సౌకర్యం మరియు వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయాలన్నారు.వైరా ఏరియా హాస్పిటల్లు



సొంత బిల్డింగ్ నిర్మాణానికి బడ్జెట్ను కేటాయించాలన్నారు . వైరా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం శిధిలావస్థలో ఉన్నదన్నారు . తిరిగి పునర్ నిర్మాణం చేయాలన్నారు . నేలకొండపల్లి సిహెచ్సిని వంద పడకల ఆసుపత్రి చేయాలన్నారు . నూతన బిల్డింగ్ నిర్మాణం చేయాలన్నారు . ఎకరే సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు.పి ఓ డబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి టీ ఝాన్సీ, జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ, డివిజన్ కార్యదర్శి చైతన్య, ఇ స్వాతి,పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు జె భరత్, నాయకులు సి హెచ్ ధరణి కృష్ణ,జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.ఇట్లుఇ చైతన్య , కార్యదర్శి ప్రగతి శీలి మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యు) జె భరత్, ప్రసిడెంట్ ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్)

## కాంగ్రెస్ వచ్చిందిరా సాయన్న పంటలు ఎండు తున్నాయిరా నాగన్న పాటను విడుదల చేసిన

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

### కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలన పై గళ మెత్తిన గాయకుడు ఏర్పుల భరత్ యాదవ్.

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 30 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి మండలం రాజానగరం గ్రామానికి చెందిన ఏర్పుల భరత్ యాదవ్ రోజు రోజుకు సాగుతున్న కాంగ్రెస్ అరాచక,ప్రజా వ్యతిరేక పాలనపై మరియు రైతులు పడుతున్న గోసపై స్పందించిన కాంగ్రెస్ వచ్చిందీరా సాయన్న పంటలు ఎండిపోతున్నాయిరా నాగన్న అంటూ పాటను స్వయంగా రచించి రాష్ట్ర మాదిగ దండోరా నాయకులు మీసాల.రామన్న గారి సంగీత దర్శకత్వంలో రూపొందించారు.ఇట్టి పాటను మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కవులు,కళాకారులు మేధావులు రోజు కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనపై,ప్రజా నిర్బంధాలపైన స్పందించాలని పిలుపు నిచ్చారు.భరత్ యాదవ్ ప్రజల కష్టాలను కండ్లకు కట్టినట్లు పాడుతూ మంచి పాట రూపొందించారని అభినందించిన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మీసాల రామన్న,గంధం.నాగరాజు, పి.కురుమూర్తి యాదవ్ వాకిటి.శ్రీధర్, పి.రమేష్ గౌడ్,కె.మాణిక్యం,బండారుకృష్ణ,నాగన్న యాదవ్, స్టార్ రహీమ్,గులాం ఖాదర్ ఖాన్ రవిప్రకాష్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,జంగమాయిపల్లి నాగేంద్రం మాధవ్ రెడ్డి ఇమ్రాన్ చిట్యాల రాము డ్యానియల్ శివలక్ష్మణ్ గౌర్ల.ప్రేమ్ కుమార్ రామస్వామి బాబు నాయక్ సత్యనారాయణ చారి హర్షవర్ధన్ రెడ్డి జిల్లా మిడియా ఇంచార్జీ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన

### మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 30**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం మూర్కుంజాల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బాబురావు నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు సిర్గాపూర్ మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోటా ఆంజనేయులు , మాణిక్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు,బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు సాయ గౌడ్ కంగ్టీ మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు జ్ఞానేశ్వర్ కురుమ నారాయణరెడ్డి సాయిరెడ్డి బాల్ రెడ్డి విజయరావు పండ్లిక్ గొండ సాయి గొండ దత్తు సాగర్ మారుతి గంగారం కృష్ణ తదితరులు ఉన్నారు.



## రెండు రోజులుగా నిలిచిన మంచి నీటి సరఫరా

### జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి పలు వార్డుల్లో ఇబ్బందులు

**సంగారెడ్డి : తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మంచి నీటి సరఫరా నిలిచింది. రెండు రోజులుగా నిలిచిన మంచి నీటి సరఫరాతో పాత బస్తీ రాంనగర్, శ్రీ నగర్ తదితర వార్డుల్లో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే మునిసిపల్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయా వార్డుల ప్రజలు కోరుతున్నారు :- సంగారెడ్డి మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ ఇంతియాజ్ అలీ వివరణ మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్ పట్టణం లోని అయ వర్డు సభ్యులకు ఎలాంటి ఇబ్బందీ పడకుండా వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటిని అందజేస్తునట్లు అతి త్వరలో ప్రాబ్లం క్లియర్ చేస్తున్నట్లు మీడియా తో తెలిపారు



## మహిళల లైంగిక వేధింపులపై చర్యలు

**రాయికల్ .తెలుగు వెలుగు ప్రతినిధి. డిసెంబర్ 30-**

రోజున రాయికల్ మండలంలో తాసిల్దార్ కార్యాలయం నందు మహిళల వేధింపుల ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మండల తహసిల్దార్ ఖయ్యూం గారు మాట్లాడుతూ రాయికల్ మండలంలోని మహిళలకు పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల గురించి మరియు బంధుమిత్రులలో లైంగిక వేధింపులు ఉన్నచో మరియు స్నేహపూర్వక లైంగిక వేధింపులు ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ కాకుండా మన రాయికల్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయము నందు ఫిర్యాదుల పెట్టెను నిర్వహించినారు మహిళలపై ఎలాంటి వేధింపుల గురించి అయినను ఉత్తరం రాసి ఆ పెట్టెలో వేసినచో గోప్యంగా విచారణ చేయడం జరుగుతుందని తెలియజేసినారు ప్రతి ఒక్క మహిళకి చాలా అందుబాటులో ఉంటూ అనువైన సేవను అందించగలమని ఇట్టి విషయంలో ఎలాంటి సమస్య వచ్చినాను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది ఇందులో భాగంగా మండల తాసిల్దార్ ఖాయం గారు ఎక్స్చేంజ్ ఆఫీసర్ %ూ×. ఖ% స్వప్న మేడం గారు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి గారు మరియు రాధా సూపర్వైజర్ గారు మరియు జూనియర్ సహాయకురాలు సంధ్య మరియు జల రికార్డ్ అసిస్టెంట్ గంగజల సీనియర్ అసిస్టెంట్ రాజలింగం పాల్గొనడం జరిగింది



## పెరిగిన సివిల్ సప్లై హమాలి రేట్ల జీ ఓ ను వెంటనే విడుదల చేయాలి:

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 30**

అక్టోబర్ 04, 2024 న జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో జనవరి ఒకటవ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. సోమవారం రోజున కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచుటకు అంగీకరించి జి.ఓ. విడుదల చేసి ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి రేట్ల సవరణ చేస్తూ ప్రభుత్వం మరియు పౌర సరఫరాల శాఖ చిత్తశుద్ధితో హమాలీ కార్మికుల శ్రమను గుర్తించి హమాలీ రేట్లు పెంచటం జరుగుతుంది. గత ఒప్పందం ప్రకారం 01.01.2024 నుండి కొత్త రేట్ల ఒప్పందం జరగాల్సివున్నది. ఒప్పందలు 1) పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు క్వింటాల్కు 26 నుండి రూ.35/-లకు పెంచాలి. 2) 350కిలోల బెల్స్ బండల్కు ఒక్కటికి ఎగుమతి, దిగుమతికి రూ.200/-లకు పెంచాలి. 3) దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటుకు రూ.800 నుండి రూ.1200లకు పెంచాలి. 4) ఇయస్ ఐ సౌకర్యం కల్పించాలి. 5) హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. 6) బోనస్ రూ.6500 నుండి రూ.10,000/-లకు పెంచి చెల్లించాలి. 7) రిటరైన హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలి. 8) హమాలీ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలి. 9) యూనిఫాం కుట్టుకూలి రూ.1300 నుండి 2 వేలకు పెంచాలి. 10) గోడౌన్లలో కార్మికుల అవసరాన్ని బట్టి కార్మికులను నియమించుకునే అధికారం కల్పించాలి. 11) కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ పథకాన్ని సంపూర్ణంగా రద్దు చేసిఎటిఎం/ఎటిఆర్లను పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ఈ సమావేశంలో సివిల్ సప్లయీస్ హమాలి వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్టుపల్లి సుధాకర్, ఉపాధ్యక్షులు కుమార్, జిల్లా కార్యదర్శి దత్తు, జిల్లా కమిటీ సభ్యులు రాజు, రాజన్న, దొందు రావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.





## వైద్యము ప్రజలకు అందుబాటులో ఉండాలి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పోరాటాలోనే కాదు సేవా కార్యక్రమాల్లో సిపిఎం ముందుంటుంది సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో ఉచిత మెడికల్ క్యాంపుమెడికల్ క్యాంపు ప్రారంభించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, చుక్క రాములు సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో స్థానిక రామచంద్ర రెడ్డి నగర్ లో సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చుక్క రాములు హాజరై ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ దేశంలోనే సిపిఎం పార్టీ ప్రజల సంక్షేమం కోసం ప్రజల ఆరోగ్యం కోసం ఆలోచించే పార్టీ ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వైద్యం పూర్తిగా కార్పొరేట్ మహిమ అయిందని అన్నారు పేద ప్రజలకు వైద్య అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రభుత్వాలు ఆలోచన చేసి ప్రజల ఆరోగ్యాల కోసం కూడా ఆలోచన చేసే విధంగా చూడాలని అన్నారు.హెూప్ న్యూరో కార్డియా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రాజేష్ మరియు నర్సులు ఫార్మసిస్టులు సిబ్బంది పాల్గొన్నారు బిపి షుగర్ టెస్టులు ఉచితంగా చేసి మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం అడివయ్య ,జిల్లా కార్యదర్శి జయరాజు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్, సంగారెడ్డి కార్యదర్శి ఎం యాదగిరి, సిపిఎం నాయకులు రాజు నర్సింలు కృష్ణమూర్తి పద్మమ్మ మనీ సురేఖ రజితతదితరులు పాల్గొన్నారులి






## విస్డం రైసింగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**



ఈ సందర్భంగా ఫౌండేషన్ వారు మాట్లాడుతూ ఈ యొక్క క్యాంప్ లో సుమారు 300 మంది పైగా పాల్గొని వివిధ రోగులకు ఈసీజీ , షుగర్ , బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది మరియు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇలా ప్రతి పేదవాడు వైద్యం చేయించుకునే విధంగా విస్డం రైసింగ్ ఫౌండేషన్ ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు చాలా చేస్తామని ఫౌండేషన్ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా %ణతీ%. నీరజ గారు మాట్లాడుతూ, వెల్నెస్ హాస్పిటల్ లో గర్భిణీ పేషంట్లకు ఆడపిల్ల పుడితే ఒక పైసా కూడా తీసుకోకుండా ఉచితంగా డెలివరీ చేస్తున్నారు మరియు అలాగే బాబు పుడితే నార్మల్ డెలివరీ అయితే 10,000 వేల రూపాయల , సిసరిన్ అయితే 30,000 వేల రూపాయల ప్యాకేజీతో డెలివరీ చేస్తున్నారు అని చెప్పారు. ఇలాంటి కార్యక్రమంలో విస్డం రైసింగ్ ఫౌండేషన్ సభ్యులు అరవింద్ , ఎల్లేష్ , ఠ. సురేందర్ పి.శ్రీనివాస్ ,కె.శ్రీనివాస్ , సుభాష్, అరుణ్ , సందీప్ , కె. రాజు, విష్ణు, దివాకర్, నర్సింలు, ప్రేమ్, నరేష్ , మరియు వెల్నెస్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ డా.శివరామకృష్ణ , డా.నీరజ గారు హాస్పిటల్ సిబ్బంది సరళ , మధుమిత , మనోజ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మోదీ సుస్థిర పాలనతో ప్రజలు భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారు

### డాక్టర్ కంభంపాటి పుల్లారావు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం శంకరం తండా నుండి నర్సంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కంభంపాటి పుల్లారావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చెన్నరావు పేట్ మండల శంకరం తండా చెందిన కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీల కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరడం జరిగింది ఈ చేరికలు చెన్నారావుపేట మండలం మాజీ కన్వీనర్ దామర్ల శేఖర్ ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పార్టీలో ఆహ్వానించడం జరిగింది బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అజ్మీర తారక్ నాయక్ ,భూక్య రాజేందర్, అజ్మీర వెంకటేష్ ,జాటోత్ ప్రశాంత్, భూక్య గణేష్, వాంకుడోత్ రాజేందర్ ,చేరికలు చేయడం జరిగింది మోడీ గారు చేసిన ఆర్థిక సంస్కరణ వల్ల నేడు భారతదేశంలో ఐదవ ఆర్థిక దేశంగా ముందంజలో నిలబడడం జరిగింది. దేశ ఆర్థిక రక్షణ ఉపాధి ఆరోగ్య మొదలుకు రంగాల్లో భారతదేశం ముందంజలో నిలవడం జరిగింది మోడీ రాజకీయ దౌత్యం ప్రపంచ దేశాలే పెద్దన్నగా గుర్తించడం జరిగిందని ఏ భారత దేశపు ప్రధానికి రానీ ప్రపంచ దేశ అత్యుత్తమ పురస్కారాలు మోడీ గారికి దక్కాయని ఇదే ఆయన సుస్థిరిత పాలనకు నిదర్శనమని పుల్లారావు గారు తెలియజేయడం జరిగింది తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ముందంజలో ఉంటుందని దానికి భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త నడుమిగించి మోడీ సంక్షేమ కార్యక్రమాలను పథకాలను ప్రజల దగ్గరికి తీసుకువెళ్లాలని భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తు నర్సంపేట నియోజకవర్గం లో రాబోయే రోజులలో ఎగురుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు



దాదాపుగా 1000 మందితో దిగ్విజయంగా పూర్తిచేసుకున్న

## 3వ రాష్ట్ర మహాసభ

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా

మూడోసారి ఎన్నికైన సర్దార్ గోపి రజక కు ఆర్థిక శుభాకాంక్షలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 30**



టి ఆర్ ఆర్ ఎస్. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మూడవ రాష్ట్ర మహాసభలు జనగామ జిల్లాలో ఘనంగా నిర్వహించారు,ఈ మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల రజకులు సమావేశానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా మూడోసారి సర్దార్ గోపి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..... రాష్ట్ర కమిటీ తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

## ప్రజావాణికి 72 దరఖాస్తులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సంగారెడ్డి, డిసెంబర్ 30:-**

జిల్లాలో ప్రజల నుండి ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 72 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల్ని ప్రభావవంతంగా పరిష్కరించటమే ప్రభుత్వ అధికారుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు సకాలంలో న్యాయం పొందేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారిందని పేర్కొన్నారు. అందిన దరఖాస్తులన్నింటినీ తక్షణమే పరిశీలించి, సంబంధిత అధికారులు సత్వర పరిష్కారం అందించవలసిందిగా సూచించారు. ప్రజల న్యాయమైన అభ్యర్థనలు, ప్రభుత్వ పరిపాలనలో మరింత పారదర్శకత తీసుకురావడంలో ప్రజావాణి కీలకమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ రోజు కార్యక్రమంలో అందిన దరఖాస్తుల సంఖ్య 72 కాగా, వాటి లో రెవిన్యూ శాఖ: 24,సర్వే మరియు ల్యాండ్ రికార్డు: 09,పంచాయతీ రాజ్ శాఖ: 09,డిఆర్డిఓ (గ్రామీణ అభివృద్ధి): 07,మునిసిపల్: 04, వివిధ సంక్షేమ శాఖలు: 09,ఇతర శాఖలు:10 దరఖాస్తుల స్వరూపం అందాయని పేర్కొన్నారు. ప్రజల ప్రధాన సమస్యల పై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సిబ్బంది ప్రజల వినతుల స్వీకరణ, సమస్యల నమోదు ప్రక్రియను సజావుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి.ఆర్.ఓ పద్మజ రాణి, ఆర్.డి.ఓ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





### కొత్త సంవత్సరం వేడుకల పేరుతో ప్రజాశాంతికి భంగం కలిగించే వారి పట్ల

# కఠినంగా వ్యవహరిస్తాం.

**జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 30, 31 రెండు రోజుల పాటు విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు.**

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి.

డిసెంబర్ 31 రోజుల డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లలో పట్టుబడితే జైలుకే.

మైనర్లు వాహనాలు నడుపుతూ, పట్టుబడితే అట్టి వాహన యజమానిపై కేసులు నమోదు.

నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు..

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజల శాంతి, భద్రతలకు విఘాతం కలిగించడాన్ని తీవ్రంగా పరిగణిస్తామని, సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. 31 డిసెంబర్ వేడుకలకు సంబంధించి, ఎలాంటి అక్రమ మద్యం రవాణా జరగకుండా ఇప్పటికే వాహనాల తనిఖీలు ప్రారంభించడం జరిగిందని, డిసెంబర్ 31 రోజు సాయంత్రం పోలీస్ బృందాలు విస్తృత స్థాయిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేస్తాయని, పట్టణ ప్రాంతాలు మొదలుకొని గ్రామీణ ప్రాంతాలలో రోడ్లపై తనిఖీలు ఉంటాయని తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకలకు, పార్టీలకు, డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని, పెద్ద శబ్దాలతో కూడిన డీజేలు, మైకులు ఏర్పాటు చేస్తే డీజేలను సీజ్ చేసి, సంబధిత వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగతుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ఇట్టి విషయాల్లో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే సంబందిత వాహన, కుటుంబ సభ్యులపై కూడా చర్యలు తప్పవని ఎస్పీ గారు హెచ్చరించారు.నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా నిర్వహించుకునే ఎలాంటి కార్యక్రమాలైన తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని, అట్టి వ్యక్తులపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.జిల్లా ప్రజలకు పోలీసు వారి సూచనలు.జిల్లా వ్యాప్తంగా 30, 30%ఖ% పోలీసు యాక్ట్ అమలులో ఉందని, పోలీసుల ముందస్తు అనుమతిలేనిది, ఎలాంటి సభలు, సమావేశాలు, నైట్ పార్టీలు నిర్వహించరాదు.డిసెంబర్ 31 అర్థ రాత్రి పెద్ద శబ్దాలతో కూడిన డీజేలు, మైకులు, టపాసులు కాల్చి ఇతరులను ఇబ్బందులకు గురిచేయరాదు జిల్లా వ్యాప్తంగా డీజేలు నిషేధం, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు



వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేయడం జరుగుతుంది.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా, సౌండ్స్ చేస్తూ నడిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది.మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే అట్టి వ్యక్తులపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.న్యూఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మితే షాప్ యాజమానులపై కేసు నమోదు చేయడం జరుగుతుంది.బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవించకూడదు.పైన తెలుపబడిన సూచనలను ఎవరైన ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 కు సమాచారం అందించవలసిందిగా సూచించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలన్నారు.గడిచిన సంవత్సరానికి వీడ్కోలు చెపుతూ.. నూతన ఆశయాలతో కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ.. ఆనందోత్సాహాలతో, తగిన జాగ్రత్తలతో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనానికి తెలంగాణ రాష్ట్ర మంత్రులు,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,

టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు కి ధన్యవాదాలు తెలిపిన

తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సిఫారసు లేఖల అంగీకారంతో తెలంగాణ భక్తులకు వెంకటేశ్వర స్వామి దర్శనం, వసతి మరింత సులభమవుతుంది.తిరుమలలో తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అంగీకరించాలని కొద్ది రోజుల క్రితం నేను ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు కి, టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు కి వినతిపత్రం అందించడం జరిగింది.సిఫారసు లేఖల అంగీకారానికి ఆమోదం తెలిపినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు కి తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధుల తరుపున నా ధన్యవాదాలు..



## ఐలోని మల్లన్న జాతర ఏర్పాట్లు పరిశీలించిన ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం కాకతీయ కాలంలో కొలువుదీరిన మల్లికార్జున స్వామి ఆలయం భక్తులకు ఐలోని మల్లన్నగా దర్శనమిస్తున్న మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు జనవరి మాసంలో మొదలవుతున్న సందర్భంగా జాతరకు వేలాదిగా తరలివచ్చిన భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్స్ బందోబస్తు సంబంధిత జాతర ఏర్పాట్లను ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, పర్వతగిరి సిఐ రాజగోపాల్ గౌడ్, అయినవోలు ఎస్ ఐ శ్రీనివాస్, దేవాలయ కార్యనిర్వాణాధికారి అద్దంకి నాగేశ్వరరావు ఆలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,





## హౌసింగ్ బోర్డ్ కాలనీలో విద్యుత్ అంతరాయం లేకుండా మరమ్మత్తు పనులు పూర్తి..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 30**

కరీంనగర్ పట్టణ కేంద్రం హౌసింగ్ బోర్డ్ కాలనీలో సోమవారం రోజు 132/33 కేవీ వాటర్ వర్క్స్ సబ్స్టేషన్ కాంపౌండ్ లో హౌసింగ్ బోర్డు కాలనీ లో అన్ని 33కేవీ ఫీడర్స్ ని ఎల్ సి తీసుకొని లైన్స్ కింద ఉన్న హెవీ బుషెస్ నీ రెండు జేసీబీ ల సహాయంతో ఎస్సీ, డి ఈ పర్యవేక్షణలో పూర్తి మరమ్మతులు చేశారు...కార్యక్రమంలో ఏడిఈ/ టౌన్ -1,ఏడిఈ/టౌన్-2,ఆపరేషన్ ఏ ఈ ఎస్, ట్రాన్సకో ఏడిఈ, ఏఈ సిబ్బంది పాల్గొన్నారు..ఈ పని చేసినంతసేపు ఈ 33%ఎజ% ఫీడర్స్ పై ఉన్న అన్ని సబ్స్టేషన్స్ కీ ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా కరీంనగర్ 132/33%ఖఎ% ఎస్ ఎస్ పద్మనగర్ 132 /33 %ఖఎ% ఎస్ ఎస్ ల నుండి ఆల్టర్నేట్ సప్లై ఆరెంజ్ చేసుకొని మరమ్మతులు సంపూర్ణంగా చేశారు ..



## ప్రతి సభ్యురాలు కోటీశ్వరాలిగా మరేటట్టు చూడాలి

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

%జజుూ, ూజు-ౖా% గారి ఆదేశానుసారం జిల్లా మహిళా సమాఖ్యలో %ఇూవీ% లకు, %ూవీ%లకు, %జజ%లకు ఉపవిధులు నిబందనలు (%దీఎవశ్రీఖష%) గురించి ఈ రోజు గౌరవ %ఇ=ఇూ%, శ్రీమతి ఎం.జ్యోతి గారు ముఖ్య అతిదిగా విచ్చేసి %×దీ% కార్యక్రమాలపై గ్రామ సంఘం, మండల సమాఖ్య, జిల్లా సమాఖ్యల కొత్త ఉపవిధులను (%ఎవశ్రీఖష%)లో బాగంగా గ్రామ సంఘాల రిజిస్ట్రేషన్ మరియు గ్రామ సంఘాల పొదుపులు, వాటాదానంపై వివరించారు మరియు అన్నీ సమాఖ్యలు పాలకవర్గ విధులను వివరించడం జరిగింది అన్నీ సమాఖ్యలు అంతర్గత మరియు బహిర్గత ఆడిట్ లను నిర్వహించుకొని శాస్త్రానాత్మక బాధ్యతలను నెరవేర్చుకోవాలని, చిన్న సంఘ స్థాయి నుండి జిల్లా సమాఖ్య వరకు నాయకత్వ మార్పిడి మార్చి %-% 2025 లోపు చేసుకొని నూతన పతాధికారుల ఆద్వర్యం లో సక్రమంగా సమావేశాలు నిర్వహించుకుంటూ ఆర్థికంగా ప్రతి సభ్యురాలు కోటీశ్వరాలిగా మరేటట్టు చూడాలని సూచించినారు ఇట్టి కార్యకరమలో %ూఎఎశ్రీ ఇ=ఇూ% కోట జంగా రెడ్డి, అందరూ %ఇూవీ%లు, అందరూ %ూవీ%లు అందరూ %జజ%లు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.






# బీఆర్ఎస్, కాంగ్రెస్ మాయలమరాఠీలు

## నన్నపునేనిది నయవంచన.. కొండాది అసమర్థత

### వారిది నయవంచన.. వీరిది అసమర్థత ..

### చారిత్రక వరంగల్‌కు బస్టాండ్ ఏది..

### కొత్త బస్టాండ్‌కు పనులు మరిచారా..

### బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

అభివృద్ధికి మారుపేరు బీజేపీ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాయల మరాఠీ పార్టీలని గంట రవికుమార్ మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వరంగల్ బస్టాండ్ పేరుతో నయవంచన చేస్తే.. ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ అసమర్థతతో బస్టాండ్ నిర్మాణానికి నోచుకోవడం లేదని మండిపడ్డారు. చారిత్రక నగరమైన వరంగల్‌కు బస్టాండ్ నిర్మాణానికి ఒక్క అడుగు ముందుకు పడకపోవడంతో వరంగల్ ఆత్మగౌరవ పోరాటం పేరుతో సోమవారం బీజేపీ వరంగల్ బస్టాండ్ ఏర్పాటు ప్రాంతంలో మహా ధర్నా చేపట్టింది. వారు మాట్లాడుతూ రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామంటూ ప్రగల్భాలు పలుకుతున్న సర్కారు.. కనీసం వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం లేదంటూ మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ మంత్రిగా ఉన్నా.. పట్టించుకోకపోవడం ఆమె అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల ముందు అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోట్ల రూపాయలతో కొత్త బస్టాండ్ నిర్మిస్తామంటూ ఇదిగో.. నమూనా బస్టాండ్ అంటూ మాయమాటలు చెప్పి ఉన్నదానిని కూల్చాడని మండిపడ్డారు. ఆ తర్వాత కనీసం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదన్నారు.కాకతీయుల ఆర్థిక రాజధానిగా, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న వరంగల్‌కు కనీసం బస్టాండ్ లేకపోవడం ఏంటని పర్యాటకులు ముక్కుమీద వేలు వేసుకుంటున్నారని వాపోయారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హృదయ్, అమృత్, స్మార్ట్ సిటీ వంటి ఎన్నో పథకాలకు భారీగా నిధులు కేటాయించి వరంగల్‌ను ప్రగతిదారిలో నడిపిస్తుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం ఓరుగల్లు చరిత్రను భ్రష్టు పట్టిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులు ఒక్కఅడుగు ముందుకు పడకపోయినా ఇక్కడి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీలకు ఓట్లు తప్ప వరంగల్ అభివృద్ధిపై కనీస పట్టింపులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల భూముల్ని కబ్జా చేయడంలో.. సెటిల్‌మెంట్ పనుల్లో ఆ పార్టీల నేతలు బీజీబిజీగా ఉన్నారని, ఇక వారికి ప్రజా సమస్యలు ఏం పడతాయంటూ ఆరోపించారు. ఓరుగల్లు సమగ్రాభివృద్ధి, అస్థిత్వం, ఆత్మగౌరవం కోసం బీజేపీ పాటు పడుతుందన్నారు. ఓరుగల్లు అభివృద్ధి కోసం ఇక ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని





హెచ్చరించారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి పాలన బీజేపీ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. బీజేపీ అభివృద్ధికి కట్టుబడి ఉందనడానికి నగరానికి కేటాయించిన నిధులే ఇందుకు నిదర్శనమన్నారు. బీజేపీ పనులు చేపడితే ఎలా ఉంటుందో వరంగల్ రైల్వే స్టేషన్ చూస్తే అర్థమవుతుందన్నారు. వరంగల్‌కు బస్టాండ్ లేక.. సరైన బస్సులు రాక రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ పాపం ముమ్మాటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్‌దేనని విమర్శించారు.ఈ మహాధర్నా కార్యక్రమంలో మాజీ మేయర్ టి రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్ , రత్నం సతీష్ షా, గురుమూర్తి శివ, వన్నాల వెంకటరమణ, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్ రాణా ప్రతాప్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ మరియు జిల్లా పదాధికారులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ మోర్చా అధ్యక్షులు , నాయకులు, డివిజన్,మండల అధ్యక్షులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు ఆర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని. అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని. ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని. ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని. అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటీతో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే




వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కల్సి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ పోటీకి ఎంపికైన

### చన్గోముల్ హైస్కూల్ విద్యార్థులు సారాబేగం, వి అక్షర

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 తెలుగు వెలుగు :**

వికారాబాద్ జిల్లా పూడూర్ మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్టులో జడ్పీహెచ్ఎస్-చన్గోముల్ విద్యార్థులు సారా బేగం ద్వితీయ స్థానం మరియు వి అక్షర తృతీయ స్థానం సాధించి జిల్లా స్థాయి టాలెంట్ టెస్టుకు ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయులు హన్మంత్ రెడ్డి సహోపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ,అలాగే తమ పాఠశాల విద్యార్థులు ఇద్దరూ జిల్లా స్థాయికి ఎంపికవడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందన్నారు..అలాగే సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు కిషోర్ బాబు వెంకట్ ఇద్దరు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికవడం చాలా ఆనందంగా ఉందని జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో కూడా ప్రతిభ చూపి బహుమతులు సాధించేలా విద్యార్థులకు తమ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్,ప్రశాంత్,షరీఫ్,రాజు, హరికృష్ణ, కృష్ణయ్య, లక్ష్మయ్య,మునావర్, శ్రీలత, మౌనిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ప్రమాదాల నివారణ సామాజిక బాధ్యత:

### కె ఎల్ ఆర్ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ...

### సీటుబెల్ట్, హెల్మెట్ ధరించాలి

### యాక్సిడెంట్స్ లో యువతే ఎక్కువ ప్రాణాలు కోల్పోవటం బాధాకరం.

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.ట్రాఫిక్ పోలీసులు, చలాన్లు రాస్తున్నారని సీటు బెల్ట్, హెల్మెట్ ధరించటం మంచి పరిణామమే అయినా... సామాజిక బాధ్యతగా అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి... యువకులకు అవగాహన కల్పించాలని కేఎల్ఆర్ కోరారు.తుక్కుగూడ కార్యాలయంలో 2024కు బైబై చెబుతూ... 2025కు స్వాగతం పలికేందుకు ఆసక్తి చూపుతున్న యువతీయువకులకు పలు సూచనలు చేశారు %ఖూ=.%దేశవ్యాప్తంగా 1.70లక్షల మంది ఏడాదిలో ప్రాణాలు కోల్పోగా... అందులో యువకులే 60 శాతమంది ఉన్నారని కిచ్చెన్న వెల్లడించారు.తెలంగాణలో ఈ ఏడాదిలో రోడ్డు ప్రమాదాలు 20,702 జరగ్గా... 6వేల 500 మంది ప్రాణాలు కోల్పోయి.. వేలాది మంది గాయపడ్డారని లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలను గౌరవించటం, ట్రాఫిక్ రూల్స్ పాటించటం, స్కూల్ సహా యాక్సిడెంట్ స్పాట్లను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మెట్రో నగరాల్లోనే ఎక్కువ యాక్సిడెంట్స్ అవుతున్నాయని నిద్రలేని, రోడ్డు గుంతలు, పశువులు, పొగమంచు, అతివేగం సహా మద్యం మత్తులో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. విధిగా సీట్ బెల్ట్ పెట్టుకోవటం కనీస బాధ్యత అన్నారు. పోలీసులు, రవాణాశాఖ సంయుక్తంగా చేస్తున్న ప్రయత్నాలు, కఠిన నియమ, నిబంధనలు పాటిస్తే... వాహనదారులు ప్రమాదాలకు దూరమై... కుటుంబాలు సంతోషంగా ఉంటాయని కేఎల్ఆర్ తెలిపారు.2025లో కొత్త ఆలోచనలతో యువత, పార్టీ నాయకులు భవిష్యత్ లక్ష్యాలు ఏర్పరుచుకోవాలని సూచించారు.



# భూ భారతి తో భూ సమస్యలు మొత్తం పరిష్కారం కావు సమగ్ర భూ సర్వే చేపట్టాలి

### మంత్రి వర్గ ఉప సంఘం సమావేశాలు పేరుతో రైతు భరోసా జాప్యం తగదు

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**ఖమ్మం తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి -2024 కేసిఆర్ ప్రభుత్వం రూపొందించిన ధరణి -2020 కంటే మెరుగైన ఆర్వో ఆర్ గా ఉండవచ్చు కానీ భూ సమస్యలు మొత్తం పరిష్కారం చేయలేదు అని , సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యలు కు సమగ్ర పరిష్కారం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.

సోమవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో లో భూములు సమగ్ర సర్వే నిజాం కాలంలో జరిగింది అని అప్పటి నుంచి భూములు అనేక మంది చేతులు మారి పట్టా ఒకరు పేరుతో ఉండి సాగులో మరొకరు ఉన్న పరిస్థితుల్లో సమగ్ర సర్వే చేసి అనుభవం ఆధారంగా హద్దులు నిర్ణయించి ప్రతి కమతానికీ భూధార్ నెంబర్ ఇచ్చి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు . కొత్తగా ల్యాండ్ ట్రైబ్యునల్ ఆహ్వానించే పరిణామం అన్నారు, అనుభవదారు కాలం తోపాటు కౌలు రైతుల గుర్తింపు కూడా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది అన్నారు.రైతు భరోసా విధివిధానాలు రూపకల్పన పేరుతో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశాలు పేరుతో కాలయాపన చేయకుండా రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని రాంబాబు డిమాండ్ చేశారు, శాటిలైట్ చాయా చిత్రాలు ఆధారంగా రైతు భరోసా ఇవ్వడానికి వానాకాలం పంట, రబీ సీజన్లో పంట ఎలా పరిగణలోకి తీసుకుంటారు అని అన్నారు, స్తానిక వ్యవసాయ అధికారులు సాగు సర్వే ప్రకారం రైతు భరోసా రెండు సీజన్ లో తక్షణమే విడుదల చేసి రైతుల బ్యాంకు ఎకౌంటు కు జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, వాసిరెడ్డి ప్రసాద్, దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు, రచ్చా నరసింహారావు,బిక్కసాని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప స్వాములకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వంట గిన్నెలు అందజేత

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అయ్యప్ప కమిటీ సభ్యులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత, బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నిత్య అన్నదాన కార్యక్రమానికి 25వేల రూపాయలు విలువచేసే వంట పాత్రలను హైదరాబాదులో కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమానికి వంట సామాగ్రి కావాలని కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డిని కోరగా తక్షణమే స్పందించి అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, స్వామి వారి ఆశీస్సులతో వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



# ఓ సిటీలో జరుగుచున్న సీఎం కప్పు రాష్ట్రస్తాయి ఖో ఖో పోటీలను ప్రారంభించిన

### తెలంగాణ కోకో అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు విలువ**

రాష్ట్రస్తాయి ఖో ఖో పోటీలను ప్రారంభించిన తెలంగాణ కోకో అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఈ టోర్నమెంట్ లో 33 జిల్లాల పురుషులు మరియు మహిళల జట్లు పాల్గొంటున్నాయి అని వరంగల్ జిల్లా డివైఎస్ ఓ సత్యవాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పట్టాభి వరంగల్ జిల్లా కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యామ్ ప్రసాద్ వరంగల్ జిల్లా ఖోఖో కోచ్ అనిల్ మరియు ఫిజికల్ డైరెక్టర్లు పీఇటీ లు తదితరులు పాల్గొన్నారు%ౌ





# నూతన సంవత్సర వేడుకలకై కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 తెలుగు వెలుగు :



నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున కొన్ని సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుంది.వాటిని కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలియజేయడం జరుగుతుంది.డిజె, సౌండ్ బాక్స్ లకు, పెద్ద పెద్ద శబ్దాలకు ఎలాంటి అనుమతులు లేవు.రిసార్ట్ ఫామ్ హౌస్ లపై ప్రత్యేకమైన నిఘా వుంటుంది.రిసార్ట్ ఫార్మ్ హౌస్ లలో ఎలాంటి అశ్లీలత కార్యక్రమాలు జరుపకూడదు.మద్యం త్రాగి, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, చేసిన వాహన నియమ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపిన వారిపై వాహనాలు సీజ్ చేసి చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.31 డిసెంబర్ అర్ధరాత్రి సమయం లో నూతన సంవత్సరం వచ్చిన సందర్భంగా ఎవ్వరూ కూడా రేసింగ్ లు , బైక్ ర్యాలీలు ఎలాంటి అనుమతి లేదు.31 డిసెంబర్ సాయంత్రం నుండి నూతన సంవత్సరం ఉదయం సమయం వరకు జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబందీ, వాహన తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుంది. కావున వాహనదారులు ఖచ్చితంగా వాహనాలకు సంబంధించిన పత్రాలు కల్గి ఉండాలి.నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పక్కడ్బందీగా పెట్రోలింగ్ మరియు బందో బస్త్ లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.పోలీస్ అధికారులు పై తెలపబడిన విధులు నిర్వహించే సమయం ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే అట్టి సంఘటనలను వీడియో లు చిత్రీకరించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది.ఎవరైనా నూతన సంవత్సర వేడుకలు పెద్ద ఎత్తున్న చేస్తే వారు పోలీస్ డిపార్ట్మెంట్ మరియు ఇతర శాఖల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకొని, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు తెలిపిన నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలి. బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా వేడుకల పేరుతో ఇతరులకు ఇబ్బందులు గురిచేసిన యెడల అట్టి వారిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పోలీసు శాఖ నుండి వెలువడిన సూచనలు సలహాలను అతిక్రమించిన వారిపై ప్రజా భద్రత రీత్యా చట్టపరమైన చర్యలను తీసుకోవడము జరుగుతుంది.పై సూచనలు పాటించి జిల్లా ప్రజలు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో తమ సహాయ సహకారాలు అందించాలని, డిసెంబర్ 31 రాత్రి రోజున మద్యం మత్తులో వాహనాలపై యువకులు రాష్ డ్రైవింగ్ చేసి ప్రమాదలకు లోనూ అయి సంతోష కరమైన రోజుని విషాదకరంగా చేసుకోవద్దు. సంతోషకరంగా, సురక్షితంగా నూతన సంవత్సర వేడుకలను తమ తమ కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలసి జరుపుకోవాలని కోరడం జరుగుతుంది.ప్రజలకు ఏమైనా శాంతిభద్రతల సమస్య ఉంటే డైల్ 100 కి కాల్ చేయాలని తెలపడం జరుగుతుంది.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

## ఎస్సై భూక్య చందర్

వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు



వర్ధన్నపేట మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని వర్ధన్నపేట ఎస్సై కోరారు ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ర్యాష్ బైక్ డ్రైవింగ్,ట్రిబుల్ రైడింగ్ చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం,రాకపోకలకు అంతరాయం కలిగించడం,డీజే స్పీకర్లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం, రోడ్లపై మద్యం సేవిస్తూ తిరగడం, మాదక ద్రవ్యాలు (డ్రగ్స్), గంజాయి సేవించడం వంటి అసాంఘిక పనులకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఇలాంటి వాటిని అరికట్టడానికి తమ సిబ్బందిని అన్ని ప్రదేశాల్లో నిఘా ఉంచి పర్యవేక్షిస్తామని ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్సై వెల్లడించారు. వర్ధన్నపేట మండల ప్రజలకు ఎస్సై బి చందర్ ముందస్తుగా నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉర్స్ శివారు ప్రభుత్వ భూములు కాబ్జాదారుల నుండి కాపాడి పేద ప్రజలకు పంచాలి

వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు

వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్య శారద దేవి కి సిపిఐ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘీ ఎలేందర్ వినతి పత్రం అందజేసి వారు మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండలం ఉర్సు శివారు 355 గల ప్రభుత్వ భూమి నీ కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూకబ్జాదారులు కబ్జా చేశారు అని ఇట్టి సర్వేనెంబర్ చుట్టుపక్కల ప్రభుత్వ భూమిని సర్వే చేసి పేద ప్రజలకు పంచాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కలెక్టర్ సానుకూలంగా స్పందించి 355 చుట్టుపక్కల సర్వే నెంబర్లు లో ప్రభుత్వ భూమి ఉండని మా దృష్టికి వచ్చిందని వారు తెలియజేస్తూ ఇట్టి ప్రభుత్వ భూములకు చుట్టూ కంచె నిర్మించి ప్రభుత్వ భూములలో బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను కాపాడుతామని హామీ ఇవ్వడమైనది పాల్గొన్న మంద నవీన్, పోలెపాక మల్లేశం, ఎగురంటాల నరేందర్, వేల్పుకొండ నర్సింగరావు, తొటం నరసింహ,గాజుల సునీత, వహీదా శారదా,మరికొందరు



## సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు

# విలేకరుల సమావేశం

### జిల్లా పోలీసు వార్షిక నివేదికను వెల్లడి

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి





సూర్యాపేట జిల్లా పోలీసు స్నేహపూర్వక పోలీస్ విధానం అవలంబిస్తూ బాధ్యతాయుతంగా పారదర్శకంగా పనిచేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి శాంతి భద్రతల పరిరక్షణలో బాగా కృషి చేస్తున్నాం అని, ఈ సంవత్సరం బాగా పని చేశామని, పోలీసు విధుల నిర్వహణలో నేరాల నివారణలో ప్రజలు పౌరుల భాగస్వామ్యమై పోలీసులకు సహకరించారు అని ఎస్పీ తెలిపినారు.సూర్యాపేట జిల్లాలో 2023 సంవత్సరంతో పోలిస్తే 2024 సంవత్సరం నందు నేరాలు సమానంగా నమోదైనప్పటికీ కొంతమేర తగ్గదల ఉన్నదని తెలిపారు. ఈ సంవత్సరం డయల్ 100 కు ఫోన్ కాల్ ద్వారా 34950 ఫిర్యాదులు రాగా సగటున 6 నిమిషాల్లో బాధితులకు పోలీసు సేవలు అందించాం అన్నారు. 2023 నందు 7244 కేసులు నమోదు కాగా 2024 సం.లో 7178 కేసు నమోదైనాయి అన్నారు. వీటిలో భౌతిక దాడులు 796 కేసులు, రోడ్డు ప్రమాదాలు 609 కేసులు, మహిళా సంబంధిత నేరాలు 557 కేసులు, మద్యం అక్రమ రవాణా అక్రమ అమ్మకాలు 434 కేసులు, దొంగతనాలు 536 కేసులు, వంచన మోసాలు 325 కేసులు, సైబర్ నేరాలు 205 కేసులు గా నమోదైనాయి అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టాలను జూలై నెల నుండి జిల్లాలో అమలు చేస్తున్నామని ఇప్పటివరకు కొత్త చట్టాల క్రింద 3513 కేసులు నమోదు చేశామని మొదటి కేసును గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నందు నమోదు చేయడం జరిగిందని అన్నారు. సైబర్ మోసాలు పెరుగుతున్నాయని ఈ సంవత్సరం 1212 ఫిర్యాదు లాగా 2005 కేసులు నమోదు చేశామని సైబర్ మోసాల ద్వారా మోసానికి గురైన 7.83 కోట్ల రూపాయల నుండి సుమారు 40 లక్షల వరకు బాధితులకు రిఫండ్ చేశామని, 1.16 కోట్ల రూపాయలను బ్యాంక్ లలో హోల్డ్ చేయించాం అన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ బాగా పెంచడం జరిగింది 38 గంజాయి కేసుల్లో 318 కేజీల గంజాయిని సీజ్ చేసి 135 మందిని జైలుకు పంపించాము గత సం.తో పోలిస్తే గంజాయి కేసుల్లో ఎక్కువ మందిని అరెస్టు చేశాం అన్నారు. ప్రజా పంపిణీకి చెందిన బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి ఈ సంవత్సరం 178 కేసులు నమోదు చేసి 3200 క్వింటాల బియ్యం సీజ్ చేశాం. బియ్యం అక్రమ రావాణాకు సంబంధించి 2023 సంవత్సరం తో పోలిస్తే 2024 సం.లో 160% ఎక్కువగా పిడిఎస్ రైస్ కేసులు నమోదు చేసి 193% ఎక్కువగా బియ్యం సీజ్ చేశాం అన్నారు. 289 మందిని రిమాండ్ కు తరలించామని, ఇద్దరిపై పిడి యాక్ట్ నమోదు చేశాం అన్నారు.ఇసుక అక్రమ రవాణాలో 522 కేసులు బుక్ చేసి 650 మందిని అరెస్ట్ చేశామన్నారు. గేమింగ్ యాక్ట్ సంబంధించి 54 కేసులు నమోదు చేసి 313 మందిని అరెస్ట్ చేశామన్నారు. ప్రతిరోజు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తూ 236289 ఈ-చలాన్ కేసులు నమోదు చేసి 7.53 కోట్ల రూపాయలు జరిమానా విధించడం జరిగినది. అలాగే వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకపోయినా దామేజ్ అయిన దానికి సంబంధించి 11321 కేసులు నమోదు చేసి 26 లక్షల 64 వేల రూపాయలు జరిమానా వేయించడం జరిగింది అన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 12,940 మందిపై కేసులను నమోదు చేసి 66 లక్షల 97 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది. జిల్లాలో గత సంవత్సరం 122 తీవ్రమైన నేరాలు నమోదు కాగా ఈ సంవత్సరం 36% పెరిగి 167 కేసులు నమోదయ్యాయి ఈ 166 కేసుల్లో కేసుల్లో 151 యొక్క కేసులు 90 శాతం చేదించి నేరాలకు పాల్పడిన వారిని రిమాండ్ కు తరలించామని తెలిపారు. దొంగతనాలకు సంబంధించి ఈ సంవత్సరం 536 కేసులు నమోదవుతాయని వీటిలో 63% కేసులు 338 కేసు సేదించి 45% 2 కోట్ల 20 లక్షల సొమ్ము రికవరీ చేశామన్నారు రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. వివిధ రూపాల్లో పోగొట్టుకున్నటువంటి మొబైల్స్ సంబంధించి 1780 ఫిర్యాదులు రాగా అందులో 1140 (65%) మొబైల్స్ రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. నేరాల్లో శిక్షల అమలకు సంబంధించి ఈ సంవత్సరం 1082 కేసులు వాదనకు రాగా 32 కేసుల్లో 24 మందికి జైలు శిక్షలు అమలు అయ్యాయి వీటిలో ఆరుగురికి జీవిత ఖైదు ఇద్దరికీ 15 సంవత్సరాల పైబడి శిక్ష, ఇద్దరికీ 10 సంవత్సరాల పైబడి శిక్ష, ఇద్దరికీ ఐదు సంవత్సరాల పైబడి శిక్ష, ఇద్దరికీ మూడు సంవత్సరాల పైబడి శిక్ష, ఇద్దరికీ ఒక సంవత్సరం పైబడి శిక్ష మరో ఎనిమిది మందికి సంవత్సరంలోపు శిక్షలు అమలు అయ్యాయి. కోర్టు మానిటరింగ్ లో సమన్వయంగా బాగా పనిచేస్తున్నామని తెలిపారు. లోక్ అదాలత్ నందు 38298 పెట్టీ కేసులను పరిష్కరించామని తెలిపారు.రోడ్డు ప్రమాదాలకు సంబంధించి గత సంవత్సరం 573 కేసుల్లో 257 మంది మరణించగా ఈ సంవత్సరం 609 కేసుల్లో 262 మంది మృత్యువాత పడ్డారు ఈ మృత్యువాత పడ్డ వారిలో 320 కేసుల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై 151 యొక్క మంది మృత్యువాత పడ్డారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని వీటి నివారణకు ప్రణాళిక పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ వివరించారు.మహిళా భద్రతకు సంబంధించి జిల్లాలో స్థానిక పోలీసులతో కలిసి షీ టీమ్స్, భరోసా సెంటర్స్ పనిచేస్తున్నాయని అన్నారు. ఈ సంవత్సరం షీ టీమ్స్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 165 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని 2023 నందు షీ టీమ్స్ కి 141 ఫిర్యాదులు రాగా ఈ సంవత్సరం ఫిర్యాదులు తగ్గి 75 ఫిర్యాదులు వచ్చాయని 135 ఫ్యామిలీ కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. షీ టీం సిబ్బంది ప్రజల్లో తిరుగుతూ 98 పెట్టీ కేసులను నమోదు చేశారని తెలిపారు. భరోసా సెంటర్ ద్వారా 132 మందికి కౌన్సిలింగ్ ఇచ్చి 81 కేసుల్లో వైద్య సదుపాయము అందించారు అన్నారు.ఆపరేషన్ ముస్కాన్ స్మైల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఫ్యాక్టరీలు ఇటుక బట్టీలు లేబర్ అడ్డాలు హోటల్స్ లాడ్జిలనుండి షాప్స్ నందు పనిచేస్తున్న 236 మంది బాలురును 43 మంది బాలికలను సంరక్షించడం జరిగింది. మహిళా కేసులకు సంబంధించి గత సంవత్సరం 5503 కేసులు నమోదు కాక ఈ సంవత్సరం 557 కేసులు నమోదయ్యాయి హరాస్మెంట్ కేసులు అత్యాచారం కేసులు పెరిగినాయి. పోలీసు ప్రత్యేక చర్యల వల్ల ఈ సంవత్సరం ఈ టీజింగ్ కేసులు 18 శాతం తగ్గాయి. సమాజంలో గొడవలకు, నేరాలకు పాల్పడతారని ముందస్తుగా 344 కేసుల్లో 1888 మంది అనుమానితులను బైండోవర్ చేశామని తెలిపారు. సామాజిక అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ గత సంవత్సరం పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో 240 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని 2024 సంవత్సరం నందు 360 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా పిఎస్ఆర్ సింగరేణి మండల యూత్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు

రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో దయాకర్ రెడ్డి సమక్షంలో ఘనంగా జరుపుల ధోని అలియాస్ వీరభద్రం పుట్టినరోజు వేడుకలు

ఫోన్లో జరుపుల ధోని నాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఈ పుట్టినరోజు సందర్భంగా అన్నదానంలో పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ

సర్పంచ్ గా గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని వెల్లడి

ఖమ్మం కారేపల్లి తెలుగు వెలుగు బ్యూరో

పిఎస్ఆర్ సింగరేణి యూత్ ప్రెసిడెంట్ ధోని నాయక్ జన్మదిన సందర్భంగా ధోనికి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లో శుభాకాంక్షలు తెలిపారు అలాగే ఖమ్మం పొంగులేటి క్యాంపు ఆఫీస్ లో ధోని నాయక్ తో తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసుకున్నారు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గౌరవ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి మరియు సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులకు ఇతర మిత్రులకు పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు.తనకు పొలంపల్లి ప్రజలు రానున్న ఎలక్షన్స్ లో గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మద్దతుతో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని తెలిపారు.పి.ఎస్.ఆర్ యూత్ ప్రెసిడెంట్ గా కొనసాగుతూ నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నా అన్నారు. గ్రామంలోని ప్రజల ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.గ్రామంలో గతంలోనీ తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఆయా అధికారులను ఒప్పించి కొత్త బోర్లు ఏర్పాటు చేయించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు చేయించడం, గ్రామ రహదారులను సక్రమంగా నిర్వహించేందుకు ప్రయత్నించడం వంటి కీలక కార్యక్రమాలు చేపట్టారు.అదేవిధంగా, గ్రామంలోని పాఠశాలలకు తగిన సదుపాయాలు కల్పించేందుకు నిధుల సమీకరణ చేపట్టి విద్యార్థుల కోసం డ్రింకింగ్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయించారు. పల్లె ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెడికల్ క్యాంపులు నిర్వహించి, వైద్య సేవలు అందజేశారు.అలాగే సింగరేణి యాజమాన్యాన్ని ఒప్పించి ఆర్.ఓ.ఆర్ ప్లాంట్ మంజూరు చేయించారు గ్రామానికి సోలార్ విద్యుత్ లైట్లు సింగరేణి సంస్థ ద్వారా కల్పించారు గ్రామానికి సింగరేణి సంస్థతో మాట్లాడించి గ్రావెల్ రోడ్డు మంజూరు చేయించారు.తన అభివృద్ధి చర్యలతో గ్రామస్తుల మనసు గెలుచుకున్న ధోని నాయక్, యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. ఆయన పనితీరు పట్ల గ్రామస్తుల ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, దేగల ఉపేందర్, తొంగోరి శీను, పాయం సాయికుమార్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# సమగ్ర శిక్షా, కెజిబివి యు,ఆర్,ఎస్ సిబ్బంది సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించి సమ్మె విరమింప చేయాలి

## టి పి ఎఫ్ టి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.సోమ శేఖర్ డిమాండ్ సంగారెడ్డి జిల్లా

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

మండల కార్యాలయం, డిఈఓ కార్యాలయాలు సందర్శించి ఉపాధ్యాయుల పలు పెండింగ్ ఇష్యూలపై అధికారులతో చర్చలు ఈరోజు సమగ్ర శిక్షా కెజిబివి , యు,ఆర్,ఎస్ సిబ్బంది నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని టిపిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమ శేఖర్ సందర్శించి సమ్మె శిబిరంలో కూర్చొని మాట్లాడుతూ సమ్మెలో ఉన్న సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిశీలించి ప్రభుత్వం చర్చలు జరిపి వారికి సంతృప్తి కరమైన నిర్ణయాలు ప్రకటించి వారికి న్యాయం చేసి సమ్మె విరమింప చేయాలని అన్నారు. నూతన సంవత్సరం వారి జీవితాల్లో వెలుగులు నింపి సంతోషంగా కొత్త సంవత్సరం లోకి అడుగు పెట్టే విధంగా ప్రభుత్వం చూడాలని అన్నారు. టిపిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 26న చేపట్టిన ధర్నాకు జిల్లా నుండి తరలి వచ్చిన సమగ్ర శిక్షా సిబ్బందికి ధన్యవాదాలు తెలియచేయడం జరిగిందనంతరం మండల కార్యాలయం డిఈఓ మరియు డిఈఓ కార్యాలయాలు సందర్శించి ఏడీ వెంకటేశ్వర్లు ని కలిసి ఉపాధ్యాయుల పలు సమస్యలపై అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడడం జరిగింది.వివిధ మండలాల జీపీఎఫ్ 2024 ఉపాధ్యాయుల డిఈఓ నెంబర్లను సేకరించి ఆయా మండలాల బాధ్యులకుపంపడంజరిగింది.డీఈఓ కార్యాలయంలో ఉపాధ్యాయుల సర్వే రెమ్యునరేషన్ పై వాకబు చేయగా ఇంకా అన్ని మండలాల ఎంఈఓ ల నుండి ఉపాధ్యాయుల బ్యాంక్ ఖాతాల వివరాలు అందలేదని, మరో రెండురోజుల్లో వివరాలు తెప్పించుకుని రెమ్యునరేషన్ జమ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎమ్. సోమ శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. నాసర్ పటేల్ లు పాల్గొన్నారు.



# అట్టహాసంగా తెలంగాణ కొప్పుల వెలమ వార్షికోత్సవ సభ...

**నిష్ణాతులైన మేధావులు, ప్రముఖులకు ఘన సత్కారం...**

**సమాజానికి సేవలు అందిస్తున్న కొప్పుల వెలమల గౌరవం...**

**అందరం ఐక్యతతో ఉండి నిరుపేద కొప్పుల వెలమ అభివృద్ధికి కృషి...**

**అన్ని వర్గాలు ఏకమై సమాజానికి సేవలు అందించాలని ఏకగ్రీవ నిర్ణయం...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

అట్టహాసంగా కొప్పుల వెలమ వార్షికోత్సవం కూనిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కొప్పుల వెలమ రాష్ట్ర అధ్యక్షులు పోల లక్ష్మణ్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కొప్పుల వెలమల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొల్లి రామకృష్ణ, డి.ఎస్.పి తేర్లి శివన్నాయుడు, పారిశ్రామికవేత్త గొల్లు బాబురావు, విద్యాసంస్థల అధినేత నల్ల అప్పల నాయుడు, ఆరోగ్య డైట్ చైర్మన్ డాక్టర్ పూడి లక్ష్మణ్, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ (గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్), గొర్లె వెంకట నరసింహారాజు, సినీ ఎడిటర్ ప్రవీణ్ పూడి, కిరో థెరపిస్ట్ నటుడు దర్శకుడు డాక్టర్ గవిరెడ్డి గౌరీ శంకర్, హైకోర్టు న్యాయవాది పెద్దింటి అనిల్ ముఖర్జీ లను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలకు పూలమాలలు వేసి, శాలువా కప్పి, సన్మాన పత్రాన్ని అందించి సత్కరించారు. ఈ సందర్భంగా కూనిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న కొప్పు వెలమల సంక్షేమానికి తెలంగాణ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం కృషి చేస్తుందని అన్నారు. కొప్పుల వెలమలలో అభివృద్ధి చెందిన వారు కొప్పుల వెలమల్లో నిరుపేదలుగా ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు.



వివిధ రంగాలలో అభివృద్ధి చెంది సమాజానికి సేవలందిస్తూ కొప్పుల వెలమల జాతి అవునత్యాన్ని ప్రపంచానికి ఇనుమడింప జేయాలని సూచించారు. సన్మానాన్ని అందుకున్న ప్రముఖులు మాట్లాడుతూ తాము కొప్పుల వెలమల కులంలో జన్మించి కష్టపడి చదువుకొని దేశ విదేశాల్లో సైతం సేవలందిస్తున్నామని అన్నారు. తాము కొప్పుల వెలమల కులంలో జన్మించిన రుణాన్ని తీర్చుకునేందుకు కులంలో ఉన్న నిరుపేదల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరి అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర కాలెండర్ 2025 ను ఆవిష్కరించారు.. రాష్ట్ర సంఘ బాధ్యులు అల్లు వెంకట మల్లీశ్వర రావు, నల్ల బలరాం, శీరా తవిటి నాయుడు , మద్రాపు సత్యం, తెంటు ముసలినాయుడు, పకీర్ నాయుడు, పప్పల ధనలక్ష్మీ, కొల్లి రమ్య, బంకురు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# శివ్వంపేట పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేసిన

## తూప్రాన్ డిఎస్పీ వెంకటరెడ్డి.

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, నేరాల అదుపునకు పోలీస్ సిబ్బంది మరింత కృషి చేయాలని తూప్రాన్ డిఎస్పీ వెంకటరెడ్డి అన్నారు. శివ్వంపేట పోలీస్ స్టేషన్ ను సోమవారం తూప్రాన్ సీఐ రంగ కృష్ణతో కలిసి ఆఖస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాలలో సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని, వాహనాల తనిఖీలను నిత్యం చేపట్టాలని ఆయన ఆదేశించారు.నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించారు.స్టేషన్ లోని రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవదాసు, సాయిలు, కానిస్టేబుల్ గోపాల్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# లైంగిక దాడి ఘటన నేపథ్యంలో గవర్నర్‌ను కలిసిన నటుడు విజయ్

**చెన్నై, డిసెంబర్ 30 తెలుగు వెలుగు:**



అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి ఘటన తమిళనాడులో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. వివిధ పార్టీలు, సంఘాలు అన్నా యూనివర్సిటీ ముందు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఘటనకు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ తమిళగ వెట్రి కజగమ్ పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిని కలిశారు. రాష్ట్రంలోని పరిస్థితుల నేపథ్యంలో లైంగిక దాడి ఘటనపై మాట్లాడేందుకే విజయ్ గవర్నర్‌ను కలిసినట్లు తెలుస్తోంది. అయితే నటుడు విజయ్ ఈ లైంగిక దాడి ఘటనపై ఇప్పటికే స్పందించారు. అన్నా యూనివర్సిటీ ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, చాలా బాధించిందని నటుడు విజయ్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారని, నిందితుడిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాను ప్రభుత్వాన్ని కోరానని, ఈ ఘటనలో ఇంకా ఎవరి హస్తమున్నా తగిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశానని ఆయన తన పోస్టులో తెలిపారు.

# ఈనాడు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులను అభినందించిన

## పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఈనాడు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికలలో ఎలక్షన్ కమిటీ మెంబర్లు టి ఎన్ కె చౌదరి, అచ్చిరెడ్డి, సురేష్ కుమార్, నాగభూషణం ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఆరెకపూడి గాంధీ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఈనాడు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈనాడు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని , ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈనాడు కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఈనాడు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, గౌరవ ప్రెసిడెంట్ %చీఖ% చౌదరి, అడ్వైజర్ రాధాకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ భుజంగరావు, జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర రావు,ట్రెజరర్ ఉమ శంకర్ రెడ్డి, సెక్రెటరీలు నాగుల్ నన్నే షేక్, శ్రీనివాసులు రెడ్డి, జాయింట్ సెక్రటరీలు సునీల్, అచ్యుత రావు, మరియు తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి సాంఘిక శాస్త్ర పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటోలు అందజేసిన

## ఎంఈఓ. బుచ్చా నాయక్

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

మండల స్థాయిలో సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షను తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో సోమవారం శివ్వంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ప్రతిభ పోటీలలో మండలంలోని 10 ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగినది.పోటీలలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో శివ్వంపేట పాఠశాల నుండి జాషువా మొదటి స్థానం, గోమారం పాఠశాల నుండి హర్షవర్ధన్ రెండవ స్థానం, కొంతాన్ పల్లి పాఠశాల నుండి దివ్యశ్రీ మూడవ స్థానం సాధించారు.తెలుగు మీడియం విభాగంలో గూడూరు కేజీబివి పాఠశాల నుండి స్వాతి ప్రథమ స్థానం, రత్నాపూర్ పాఠశాల నుండి అరుణ్ రెండోస్థానం, గూడూరు కేజీబీవి పాఠశాల నుండి నిఖిత మూడవ స్థానంలో గెలుపొందడం జరిగింది.గెలుపొందిన విద్యార్థులకు జనవరి 4 న జిల్లా స్థాయిలో ప్రతిభా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతిభ పరీక్ష విజేతలకు మండల విద్యాధికారి బుచ్చనాయక్ చేతులమీదుగా సర్టిఫికెట్లు, మెమోంటోలను అందించి, అభినందించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవంలో జిల్లా స్థాయిలో కూడ గెలుపొంది మండలానికి మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు వర్గంటి సంతోష్ కుమార్,శాస్త్రుల వామనశర్మ,సింహం,ఇందుమతి,ఐలయ్య శ్రీనివాస్, జ్యోతి, రాధిక , బ్యులా,సూర్య,విద్యార్థులు పాల్గొన్నారు.



# సమయానికి రాని ఉపాధ్యాయుడు.

## పాఠశాల వంట మనిషి భర్త ఉపాధ్యాయుడిగా మారిన వైనం..?

## మండల విద్యాధికారుల పర్యవేక్షణ కరువైంది..!

## విద్యకు దూరమవుతున్న విద్యార్థులు పట్టించుకోని అధికారులు.

**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ డిసెంబర్ 30**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట కాంప్లెక్స్ పరిధి దండువాని కుంట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు నిర్వాకం చూస్తే ఔరా అనిపించక తప్పదేమో ఆయన విధులకు బదులు పాఠశాలలో వంట చేసే భర్తనే బడిపంతులుగా విధులు నిర్వహిస్తున్న వైనం సోమవారం వెలుగు చూసింది. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడంతో పాటు తమ నిర్లక్ష్య వైఖరిని చూపుతూ తమ విధులకు బదులు ఎవరైతే నేమ్ విధులు చేస్తే చాలు అనుకున్నాడేమో ఆ ప్రబుద్ధుడు ఏకంగా వంటమనిషి భర్తనే ఉపాధ్యాయుడిగా మార్చి తన కుర్చీపై కూర్చోబెట్టి విద్యార్థులకు పాఠాలు బోధించేలా ఉందంటే ఆయన నిర్లక్ష్యానికి ఈ చిత్రం ఉదాహరణ కాకపోదు ఇందుకు విద్యాధికారులు వారి సహాయ సహకారాలు అందిస్తూ నిర్లక్ష్యాన్ని ఇలాగే పెంచి పోషిస్తున్నారు అన్నంలో సందేహం లేదనే చెప్పొచ్చు ఏది ఏమైనా టేక్మాల్ మండల విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం ఐ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తుందని పలువురు విద్యావేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . పాఠశాలలను పర్యవేక్షించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో నిద్రిస్తున్నారో లేక ఉపాధ్యాయులు వహిస్తున్న నిర్లక్ష్యానికి నీరు పోస్తున్న రేమో వారికే తెలియాలి.





# సీఎం రేవంత్ రెడ్డి తన సొంత జేబులోంచి

## నాలుగు కోట్ల రూపాయలు ఇవ్వాలి

**సంధ్య థియేటర్లో జరిగిన ప్రమాదానికి ఎలాగైతే అల్లు అర్జున్ కారణమో అదేవిధంగా మెదక్ జిల్లాలో జరిగిన ఇద్దరు యువకుల మరణానికి రేవంత్ రెడ్డి నే కారణం**

**యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్లాపురం మధు**

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 30**



డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ పండగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్న చర్చిలో క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న అనంతరం ఏడుపాయల వనదుర్గమ్మ గుడిలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద పెద్ద ఫ్లెక్సీలను రోడ్లకు ఇరువైపుల విద్యుత్ తీగల కు పక్కనే ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీ ల యొక్క ఫ్రేమ్ లకు తగిలి కిష్టాపూర్ గ్రామానికి చెందిన నవీన్ మరియు ప్రశాంత్ లు విద్యుత్ షాక్ కు గురై మరణించడం జరిగింది. ఈ ఘటనపై భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్లాపురం మధు మాట్లాడుతూ అల్లు అర్జున్ రావడం వల్ల తొక్కిసలాట జరిగి రేవతి గారు మరణించడం జరిగింది ఇదేవిధంగా రేవంత్ రెడ్డి గారు మెదక్ జిల్లాలో పర్యటించడం వల్ల అక్కడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ ల వల్ల ఈ యువకులు మరణించారు కాబట్టి వారి మరణానికి పరోక్షంగా ప్రధాన కారణం అయినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తన జేబులోంచి సొంత డబ్బులు నాలుగు కోట్ల రూపాయలను విద్యుత్ షాక్కు గురై మరణించిన నవీన్, ప్రశాంత్ ల కుటుంబాలకు ఇవ్వాలి అలాగే తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ ఈ ఘటనకు రేవంత్ రెడ్డిని ముద్దాయిగా చేర్చి కేసు విచారణ జరపాలని అన్నారు. దీని ద్వారా చట్టం ముందు అందరూ సమానులే అని ప్రజలందరూ భావించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతిపక్షాలు కూడా రేవంత్ రెడ్డి నాలుగు కోట్ల రూపాయలు చెల్లించేదాకా పోరాటాలు నిర్వహించాలని కోరారు...

# కూకట్పల్లి అయ్యప్ప దేవాలయంలో పూర్ణాహుతి

## 108 కలశాలతో ప్రత్యేక పూజలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం 33'వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 6.00 గంటల నుండి వేద స్వస్తి గవ్వాంత పూజలతో ప్రారంభమై అష్టోత్తర శతమాలిక రాజశ్యామల యంత్ర ఆరాధనతో శ్రీ రాజశ్యామల మహాహవనములు చేసి,వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి దంపతులు కుటుంబ సమేతంగా బ్రహ్మర్షి అరుణ్ గురు స్వామి కరకమలములచే మహా పూర్ణాహుతి అర్పించారు. అనంతరం శ్రీ అయ్యప్ప స్వామి వారికి అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించి అవబృదస్నానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో 108 కళాశాలతో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# భక్తులతో కిటకిటలాడిన బగలాముఖీ శక్తిపీఠం.

## అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

## అమ్మవారి భక్తులకు అన్నదాత కార్యక్రమం నిర్వహించిన వారు

## స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప కుటుంబసభ్యులు.

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో సోమవారం అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, అఖిలేష్ పండిత్ చేతులమీదుగా బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. అమావాస్య పర్వదినం కావడంతో ఉమ్మడి తెలుగురాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది.ఏఏఏ అమ్మవారి భక్తులకు పబ్బ రమేష్ కుటుంబసభ్యులు అన్నదానం.. ఏఏఏ అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి దర్శనభాగ్యం కోసం విచ్చేసిన భక్తులందరికి ప్రతి అమావాస్యకు మాదిరిగానే స్వర్గీయ పబ్బ అంజయ్య - రామమ్మ స్మారకార్థం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప, పబ్బ మహేష్ గుప్త - స్వాతి దంపతులు తమ స్వంత డబ్బులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.





# వైవిధ్యభరితమైన పాత్రలో వస్తున్న అనుష్క

# 'ఘాటీ'





కెరీర్ బిగినింగ్‌లో గ్లామర్ పాత్రల్లో ఓ వెలుగు వెలిగింది అనుష్క. అయితే.. 'అరుంధతి' తర్వాత ఆమె నుంచి రెగ్యులర్ గ్లామర్ పాత్రలు కాకుండా, అభినయానికి ఆస్కారమున్న పాత్రల్నే ఆడియన్స్ ఆశించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆమె చేసిన వేదం, బాహుబలి ఫ్రాంచైజీ, రుద్రమదేవి, సైజ్ జీరో, భాగమతి, నిశ్శబ్ధం, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాలు ఆమెను నటిగా గౌరవప్రదమైన స్థానంలో కూర్చోబెట్టాయి. ఆ వరుసలో ఆమె చేస్తున్న మరో వైవిధ్యమైన సినిమానే 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఉత్తరాంధ్ర గంజాయి తోటల నేపథ్యంలో సాగే విభిన్న కథాచిత్రమని తెలుస్తున్నది. ఇందులో అనుష్క పాత్ర ఊహలకు అతీతంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదలైన టీజర్‌లో.. అనుష్క బస్‌లో ఓ వ్యక్తిని మర్డర్ చేసే సన్నివేశం సినిమాపై అంచనాలు పెంచేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయింది. ట్కక్లైమాక్స్ షూట్ మాత్రమే మిగిలివుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా నడుస్తున్నది. జనవరి చివరివారం నుంచి ట్కక్లైమాక్స్ షూట్ ఉంటుందని తెలుస్తున్నది. ఏప్రిల్ 18న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు సంభాషణలు అందిస్తున్న విషయం తెలిసిందే.

## ఆమెతో పనిచేస్తే మాయలో

# పడిపోవాల్సిందే..!

### : దర్శకుడు వాసన్‌బాల

'అలియాభట్ ఓ మాయ.. ఒక్కసారి ఆమెతో పనిచేస్తే ఆ మాయలో ఎవరైనా పడిపోవాల్సిందే. ఆమె ఆరా మనల్ని కూడా కమ్మేస్తుంది.' అంటున్నారు దర్శకుడు వాసన్‌బాల. ఇటీవలే అలియాతో ఆయన 'జిగ్రా' సినిమా తెరకెక్కించారు. ఫలితం ఆశించిన స్థాయిలో లేకపోయినా.. అలియాతో పనిచేశానన్న తృప్తి మాత్రం 'జిగ్రా' వల్ల లభించిందని ఆయన అన్నారు. ' 'జిగ్రా' సీరియస్ సబ్జెక్ట్. ఆ కథలో కామెడీ లేదు. కానీ సెట్ అంతా ఎప్పుడు కామెడీగా ఉండేది. కారణం అలియాభట్. తను నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ ఓ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని క్రియేట్ ..డం అలియా స్పెషాలిటీ. ఆమెతో ఒక్కసారి పనిచేశాక.. మళ్లీ ఇంకొకరితో ..నిచేయడం చాలా కష్టం. ఎందుకంటే తనే గుర్తుకొస్తుంటుంది..' అంటూ మాట్లాడారు వాసన్‌బాలా. దీనిబట్టి అలియా మాయ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థంచేసుకోవచ్చు.

## ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపిన

### నాగచైతన్య దంపతులు



ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్‌లో భాగంగా.. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావుపై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. మన్ కీ బాత్ 117వ ఎపిసోడ్‌లో అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అక్కినేని తన కృషితో తెలుగు సినిమాను శిఖరాగ్రాన నిలబెట్టారని ఆయన కొనియాడారు. భారతీయ సంస్కృతి, వారసత్వ విలువలు ఆయన సినిమాల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయని మోదీ మన్ కీ బాత్‌లో గుర్తుచేసుకున్నారు. ఏన్ఆర్‌పై మోదీ మాట్లాడటంతో తెలుగువారంతా ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఇదిలావుంటే.. మోడీ చేసిన వ్యాఖ్యలపై అక్కినేని నాగచైతన్య, శోభితా దుళిపాళ దంపతులు స్పందించారు. ప్రధాని మోడీకి కృతజ్ఞతలు చెబుతూ.. సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. అక్కినేని నాగేశ్వరరావు కళా నైపుణ్యాన్ని, తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని మీరు అభినందించడం ఎంతో ఆనందంగా ఉంది. మీ నుంచి ప్రశంసలు పొందడం మా అదృష్టం. మీకు హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ నాగ చైతన్య, శోభిత రాసుకోచ్చారు.



## నెంబర్‌వన్ స్థానంలో నిలిచిన

# కల్కి 2898 ఏడీ చిత్రం

ప్రముఖ ఎంటర్‌టైన్మెంట్ పోర్టల్ ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ప్రతి సంవత్సరం దేశంలోని సినిమాల క్రేజ్ గురించి సర్వే నిర్వహించి.. మోస్ట్ పాపులర్ విభాగంలో టాప్ పొజిషన్‌లో ఉన్న సినిమాల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఏడాది మోస్ట్ పాపులర్‌గా నిలిచిన సినిమాల జాబితాను ఐఎండీబీ విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ చిత్రం అగ్ర స్థానంలో ఉండగా.. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న 'స్త్రీ 2' రెండో స్థానంలో నిలిచింది. ఇక టాప్ టెన్‌లో ఉన్న సినిమాలు ఒకసారి చూసుకుంటే.! ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడీ. ది గ్రేట్ లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, హీరోయిన్ దీపిక పదుకొనే వంటి గొప్ప యాక్టర్స్ నటించిన ఈ చిత్రం జూన్ 27 న ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకొవడమే కాకుండా.. రూ.1300 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో టాప్ పోజిషన్‌లో నిలిచింది.



# పవన్ కళ్యాణ్‌ను కలిసిన దిల్‌రాజ్

### గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్‌కు పవన్‌కు ఆహ్వానం

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకం కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ శంకర్ దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ప్రీ రిలీజ్ వేడుకను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించబోతున్న విషయం తెలిసిందే. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను టీం ఇన్‌వైట్ చేయనున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే ఇదే విషయంపై నిర్మాత దిల్ రాజు నేడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో మంగళగిరి జనసేన కార్యాలయంలో భేటీ అయ్యాడు. దిల్ రాజు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా పవన్ రావాలని దిల్ రాజు కోరడంతో జనసేనాని ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకను జనవరి 04న రాజమండ్రిలో నిర్వహించబోతున్నట్లు సమాచారం.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690